# శుభోదయం!

WWW.SUBHODAYAMDAILY.COM

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 272, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) సోమవారం - 16 - డిసెంబర్ - 2024


### చుట్టాల ఆఫీస్‌లో పనిచేయలేక..
## చేతివేళ్లు నరుక్కున్న యువకుడు




గుజరాత్ :బంధువుల వద్ద పనిచేయడం ఇష్టం లేని ఓ యువకుడు చేసిన పని ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. చుట్టాల కంపెనీలో పనిచేయలేక.. ఏకంగా తన చేతి వేళ్లను తానే నరుక్కున్న అనూహ్య ఘటన ఇప్పుడు సంచలనం రేపుతోంది. అయితే చేతి వేళ్లను నరికేస్తున్న ఆ యువకుడు.. అది చెప్పకుండా నడిరోడ్డుపైకి ఎక్కాడు.

### జనవరి 10 నుంచి 19 వరకు
### శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు
## ప్రత్యేక దర్శనాలన్నీ రద్దు




తిరుమల: తిరుమల శ్రీవారి వైకుంఠ ఏకాదశి పురస్కరించుకుని టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తుంది. వచ్చే ఏడాది జనవరి 10 నుంచి 19వ తేదీ వరకు తిరుమల శ్రీవారి ఆలయంలో వైకుంఠ ద్వార దర్శనాలను కల్పించనున్నారు.

## వైసీపీ నిరసనలపై మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు




అమరావతి: అన్నదాతకు అండగా వైసీపీ' పేరిట వైసీపీ చేస్తున్న నిరసన కార్యక్రమాలను పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తీవ్రంగా విమర్శించారు. వైసీపీ నాయకులు కలెక్టరేట్ల వద్ద ధాన్యం బస్తాలతో ఫోటోషూట్లు చేయడం అప్రయత్నమని ఆయన ఎద్దేవా చేశారు. గత సీజన్‌లో ధాన్యం సేకరణలో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను ఉద్ఘాటిస్తూ, రైతుల సమస్యలను విస్మరించారని నాదెండ్ల మండిపడ్డారు.

### ఎన్నికలు జరిగేది 2029 లోనే : చంద్రబాబు



అమరావతి: జమిలి ఎన్నికలపై ఇటీవల కీలక అప్‌డేట్ వచ్చింది. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును కేంద్ర కేబినెట్ ఆమోదించింది. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికలపై చర్చ జరుగుతోంది ముఖ్యంగా వైసీపీ జమిలిపై ఆశగా ఉంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.ఒక దేశం, ఒకే ఎన్నిక విధానానికి ఇప్పటికే మద్దతు ప్రకటించామని.. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇష్టాగోష్టిగా మాట్లాడారు. ఈ సందర్భంగా జమిలి ఎన్నికలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జమిలి అమల్లోకి వచ్చినా, ఎన్నికలు జరిగేది 202 9లోనే అని చెప్పారు. వైసీపీ పబ్బం గడుపుకోవడానికి మిగతా..2లో

## వన్ నేషన్, వన్ ఎలక్షన్ జమిలి సాధ్యమేనా అన్న చర్చ

# సాధ్యమేనా? అడ్డంకులు ఉండవా?

- జమిలి విషయంలో 2 బిల్లులకు క్యాబినెట్ ఆమోదం
- ఆర్టికల్ 83, ఆర్టికల్ 172కి సవరణలకు సిఫార్సు
- 324ఏ ని చేర్చడం ద్వారా స్థానిక సంస్థలకు జమిలి అమలు
- జమిలి బిల్లుపై ఉభయసభల్లో సంఖ్యాబలంపై ఉత్కంఠ
- ప్రధాని మనసులో ఏముందోనని సందేహం
- చాలా సమయం ఆదా అవుతుందన్న వాదన
- 2023 సెప్టెంబర్ 2న కోవింద్ నేతృత్వంలో కమిటీ
- 2027లో గోవా, మణిపూర్, పంజాబ్, ఉత్తరాఖండ్ పోల్స్
- జమిలికి చాలా మ్యాన్ పవర్ అవసరం
- అమెరికా వంటి దేశాలకే బెటర్ అన్న వాదన

సౌత్ ఆఫ్రికా, స్వీడన్, బెల్జియం, నేపాల్ లో జమిలి పోల్స్

వివరాలు 2లో..

ఢిల్లీ: :లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీల కాలవ్యవధిని ఏకకాలంలో చేసేలా ఒకటి, ఢిల్లీ సహా ఇతర కేంద్ర పాలిత ప్రాంతాల అసెంబ్లీలకు ఒకే విధమైన సవరణలు చేసేందుకు వీలుగా ఒకటి రెండు బిల్లులను ప్రవేశపెట్టేందుకు కేంద్ర మంత్రివర్గం ఈనెల 12న ఆమోదం తెలిపింది. దేశంలో ఇప్పుడు మళ్లీ జమిలి ఎన్నికల టాపిక్ హైవోల్టేజ్ క్రియేట్ చేస్తోంది. ఎందుకంటే కేంద్రమంత్రి వర్గం ఈ వన్ నేషన్ వన్ ఎలక్షన్ బిల్లుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ సెషన్ లోనే బిల్లును పార్లమెంట్ ముందుకు తెస్తున్నారు కూడా. జనంలో అవగాహన కల్పించాలని ప్రధాని మోడీ సహచర మంత్రులకు దిశానిర్దేశం చేశారు. సో ఇవన్నీ జమిలి ఎన్నికల వ్యవహారాన్ని హాట్ డిబేట్ గా మారుస్తున్నాయి. ఇంతకీ వన్ నేషన్, వన్ ఎలక్షన్ సాధ్యమేనా? అడ్డంకులు ఉండవా?డిసెంబర్ 20న శీతాకాల సమావేశాలు ముగిసేలోపే ఈ బిల్లుల్ని ప్రవేశపెట్టనున్నారు. ఆ తర్వాత పరిశీలన, విస్తృత చర్చ కోసం పార్లమెంట్ జాయింట్ కమిటీకి పంపే అవకాశం ఉంది. జమిలి ఎన్నికలు రాజ్యాంగానికి విరుద్ధంగా జరగకుండా చూసుకోవడానికి, కోవింద్ కమిటీ లోక్‌సభ కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ 83కి అలాగే రాష్ట్ర అసెంబ్లీ కాలవ్యవధికి సంబంధించిన ఆర్టికల్ 172కి సవరణలు చేయాలని సిఫార్సు చేసింది.వన్ నేషన్ వన్ ఎలక్షన్ రియాల్టీలోకి రావాలంటే మూడు బిల్లులు ఉంటాయి. క్యాబినెట్ ఆమోదం పొందిన ఈ బిల్లుల్లో కేవలం రెండు మాత్రమే పార్లమెంట్‌లో ప్రవేశపెట్టాలని భావిస్తున్నారు. ఆ రెండు బిల్లులు లోక్‌సభ అలాగే రాష్ట్ర అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించేలా రాజ్యాంగాన్ని సవరించాలని లక్ష్యంగా పెట్టుకున్నాయి.

వన్ నేషన్ వన్ ఎలక్షన్ ఇప్పుడు దేశమంతా జరుగుతున్న చర్చ ఇదే. అసలు సాధ్యమవుతుందా.. మోడీ ప్రభుత్వానికి అసలు సంఖ్యాబలం ఉందా? రాజ్యాంగ సవరణలు అంత ఈజీనా.. రాష్ట్రాలు ఒప్పుకుంటాయా.. భవిష్యత్ లో అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలు మళ్లీ అసెంబ్లీ డిజాల్వ్ అవ్వాలంటే కుదురుతుందా.. అసలు జమిలి వస్తే ఎప్పుడు వస్తుంది.. ప్రస్తుత లోక్ సభకు 2029 వరకు అవకాశం ఉంది. మరి అప్పటిదాకా ఆపుతారా.. ముందే ఎన్నికలు పెడుతారా ఇలాంటివన్నీ డౌట్లే ఉన్నాయి. అయితే సాధ్యాసాధ్యాలేంటన్నది ఇప్పుడు డీకోడ్ చేద్దాం.






## సంచలనం : రికార్డు క్రియేట్ చేస్తున్న టీడీపీ

మంగళగిరి : సభ్యత్వ నమోదులో తెలుగుదేశం రికార్డులు క్రియేట్ చేస్తుంది. ఇప్పటి వరకూ 73 లక్షల సభ్యత్వాలు నమోదయ్యాయి. అక్టోబర్ 26న సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అయింది. సభ్యత్వాల నమోదుపై పార్టీ కేంద్ర కార్యాలయంలో నేతలతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నేతృత్వంలో సభ్యత్వ కార్యక్రమం జరుగుతోంది. ఈరోజు దాదాపు 73 లక్షల మంది సభ్యత్వం తీసుకోగా..ఇందులో 85 వేల మంది తెలంగాణ రాష్ట్రం నుంచి పొందారు. ఇప్పటి వరకు జరిగిన నమోదులో 54 శాతం మంది కొత్త వారు సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వ నమోదులో 1.18 లక్షలతో రాజంపేట మొదటి స్థానంలో ఉండగా, నెల్లూరు సిటీలో 1.06 లక్షలు, కుప్పంలో 1.04 లక్షలు, పాలకొల్లులో 1.02 లక్షలు, మంగళగిరిలో 90 వేల సభ్యత్వాలు నమోదయ్యాయి.సభ్యత్వ కార్యక్రమంపై చంద్రబాబు పూర్తి స్థాయిలో సంతృప్తి వ్యక్తం చేశారు. సభ్యత్వ కార్యక్రమంతో పార్టీ బలమైన కార్యకర్తల ఆర్మీని తయారు చేస్తామని సీఎం అన్నారు. మిగతా..2లో

### ఏపీలో 1200 మెగావాట్ల
# రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్
### ఏపీకి మరో భారీ పరిశ్రమ వచ్చే ఛాన్స్..

### చంద్రబాబుతో ఎస్ఏఈఎల్ ప్రతినిధుల భేటీ



అమరావతి,: తఆంధ్రప్రదేశ్‌లో మరో భారీ పరిశ్రమ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ ఆసక్తి చూపిస్తోంది. ఏపీలో 1200 మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్ నిర్మాణానికి పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ విషయమై ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్‌లతో మిగతా..2లో

## చైనాలో పర్వతం గుడ్లు పెడుతుందట..!!

### సైంటిస్టులకు సైతం అంతుచిక్కని రహస్యం..!




న్యూఢిల్లీ, : ప్రపంచంలో చాలా రకాల పర్వతాలు ఉన్నాయి. ఇవి భారీ శిలలతో ఏర్పడుతాయి. సాధారణంగా పర్వతాల నుంచి నిరాకార శిలలు ఊడిపడతాయి. అయితే మీరు ఎప్పుడైనా గుడ్లు పెట్టే పర్వతం గురించి విన్నారా...అయితే ఇది చదవండి.. చైనాలో ఇలాంటి ఓ పర్వతం ఉంది.. దాని గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం. ప్రపంచంలో చాలా రకాల పర్వతాలు ఉన్నాయి. ఇవి భారీ శిలలతో ఏర్పడుతాయి. సాధారణంగా పర్వతాల నుంచి నిరాకార శిలలు మిగతా..2లో

### మనిషికి మరపు సహజం... కానీ...!: పవన్ కల్యాణ్



పొట్టి శ్రీరాములు వర్ధంతి

ఆత్మార్పణ దినంగా పరిగణిస్తున్న ఏపీ ప్రభుత్వం

విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో కార్యక్రమం

హాజరైన సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

అమరావతి: అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మిగతా..2లో

# చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదు

- సీఎం చంద్రబాబుపై వైసీపీ అధినేత జగన్ విమర్శలు
- చంద్రబాబు పాలించిన ప్రతి సంవత్సరం కూడా రెవెన్యూ లోటేనని వెల్లడి
- ఇప్పుడు విజన్-2047 పేరుతో మరో కట్టుకథ చెబుతున్నారంటూ ట్వీట్



అమరావతి: చంద్రబాబు ముఖ్యమంత్రిగా పరిపాలించిన ప్రతి సంవత్సరం కూడా రాష్ట్రంలో రెవెన్యూ లోటు కనిపించిందని మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ విమర్శించారు. ఆయన 14 ఏళ్ల పాలనా కాలంలో ఒక్క ఏడాదైనా మిగులు ఆదాయం కనిపించిందా? మరి ఇంకెక్కడ సంపద సృష్టి? అంటూ ధ్వజమెత్తారు. చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదని, సమగ్రమైన ఆర్థిక నియంత్రణ కూడా లేదని తెలిపారు. ఇప్పుడు విజన్-2047 డాక్యుమెంట్ ద్వారా ఏపీ ఆర్థిక వ్యవస్థను 2.4 ట్రిలియన్ డాలర్లు చేస్తానంటూ చంద్రబాబు కట్టుకథ చెబుతున్నాడని మండిపడ్డారు. మామూలుగానే ఏ రాష్ట్రంలో అయినా కాలం గడిచే కొద్దీ ఆర్థిక వ్యవస్థ కొంచెం పెరుగుతుందని... కానీ సంపద సృష్టి ఎప్పుడూ చేయని బాబు గారు మాత్రం, ఆ పెరుగుదల తన వల్లేనని చెప్పుకుంటుంటారని విమర్శించారు. మిగతా..2లో

# ఆయనే నా ఫేవరెట్ హీరో....!!



హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి... ప్రస్తుతం ఈయన ఢిల్లీ పర్యటన లో ఉన్నారు..అందులో భాగంగా రాష్ట్రానికి కావలసిన నిధుల సేకరణ కోసం, పూర్తి చేయాల్సిన ప్రాజెక్టుల గురించి కేంద్రమంత్రులతో బిజీగా చర్చిస్తున్నారు... పర్యటనలో భాగంగా ఆయన ఓ నేషనల్ మీడియాకి ఓ ఇంటర్వ్యూ ఇస్తూ....ఆ ఇంటర్వ్యూలో యాంకర్ కి రేవంత్ రెడ్డి కి మధ్య ఓ వివాదం పై చర్చ నడుస్తోంది...!! ఆ చర్చలో భాగంగా మీ ఫేవరెట్ హీరో ఎవరు అని యాంకర్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా....”” నా ఫేవరెట్ హీరో కృష్ణ,కానీ ఆయన ఇప్పుడు లేరు “” అని రేవంత్ రెడ్డి బదులు ఇచ్చారు.వారిద్దరి మధ్య జరిగిన చర్చ ఏంటంటే... దేశవ్యాప్తంగా అందరికీ తెలిసిన పుష్పా -2 హీరో అల్లు అర్జున్ ని అరెస్టు చేయడం గురించి...!! యాంకర్ దీనిగురించి మాట్లాడుతూ.... మీరు అల్లు అర్జున్ అరెస్టు చేయడం మీకు తెలిసే జరిగింది అని... అడగ్గా.... ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. “” అల్లు అర్జున్ ని అరెస్టు చేయడం పోలీసులకు సంబంధించిన అంశం లా అండ్ ఆర్డర్ విషయంలో పోలీసులు తగిన విధంగా ఏం చేయాలో వారు నిర్ణయించుకుంటారు

## చుట్టాల ఆఫీస్‌లో పనిచేయలేక..
# చేతివేళ్లు నరుక్కున్న యువకుడు

మొదటి పేజి తరువాయి

తీవ్ర రక్తస్రావంతో అక్కడే కూలబడిపోయాడు. అది గమనించిన స్థానికులు ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. రంగంలోకి దిగిన పోలీసులు.. ఘటనకు సంబంధించిన మొత్తం సమాచారాన్ని కూపీ లాగారు.ఉద్యోగం దొరక్క చాలా మంది నిరుద్యోగులుగా రోడ్లపై తిరుగుతున్న సంఘటనలు మనం చూస్తూనే ఉన్నాం. ఇక తెలిసిన వారు, ఫ్రెండ్స్, కుటుంబ సభ్యులను అడిగి ఏదో ఒక చిన్న ఉద్యోగం అయినా ఇప్పించాలని కాళ్లావేళ్లా పడే వారు కూడా ఉంటారు. డిగ్రీలు, పీజీలు చదివినా చిన్న చిన్న ఉద్యోగాల కోసం కూడా ఏళ్లకేళ్లు ఎదురుచూస్తున్న నిరుద్యోగులు ఎంతో మంది ఉంటారు. అయితే ఓ యువకుడికి.. అతని చుట్టాలు.. వారి కంపెనీలోనే ఉద్యోగం ఇచ్చారు. అయితే ఆ బంధువుల ఆఫీస్‌లో పని చేయడం ఇష్టం లేని యువకుడు.. చేతివేళ్లు నరుక్కున్న విషాద ఘటన గుజరాత్‌లో కలకలం రేపింది. చేతి వేళ్లు నరుక్కున్న తర్వాత ఆ యువకుడు చేసిన హైడ్రామా మరింత రసవత్తరంగా మారింది.గుజరాత్‌లోని సూరత్‌కు చెందిన 32 ఏళ్ల మయూర్ తారపరా చేసిన పని ఇప్పుడు తీవ్ర విమర్శలకు తావిస్తోంది. తన బంధువులకు చెందిన వజ్రాల కంపెనీలో మయూర్ తారపరా కంప్యూటర్ ఆపరేటర్‌గా గత కొంత కాలంగా పనిచేస్తున్నాడు. అయితే ఆ ఉద్యోగం చేయడం మయూర్ తారపరాకు అస్సలు ఇష్టం లేదు. కానీ ఆ విషయాన్ని ఇటు బంధువులకు గానీ.. తన ఇంట్లోవారికి గానీ చెప్పలేక.. తనలో తానే మదనపడేవాడు. అయితే ఎలాగైనా ఆ ఉద్యోగం నుంచి బయటపడాలని ప్లాన్ వేశాడు. ఈ క్రమంలోనే కత్తి తీసుకుని.. తన ఎడమచేతికి ఉన్న నాలుగు వేళ్లను నరికేసుకున్నాడు.చేతి వేళ్లను నరుక్కున్న తర్వాత ఆ వేళ్లను, కత్తిని ఒక సంచిలో పెట్టి దూరంగా విసిరేశాడు. ఆ తర్వాత ఏమీ జరగనట్టు.. రోడ్డుపై నడుచుకుంటూ వెళ్లాడు. అయితే చేతి వేళ్లు నరుక్కోవడంతో.. రక్తం కారిపోయి.. చివరికి స్పృహతప్పి రోడ్డుపైనే పడిపోయాడు. అది గమనించిన స్థానికులు.. మయూర్ తారపరాను దగ్గర్లో ఉన్న ఆస్పత్రికి తరలించారు. వెంటనే పోలీసులకు కూడా సమాచారం ఇచ్చారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి రంగంలోకి దిగిన పోలీసులు.. ఏం జరిగిందని మయూర్ తారపరాను ఆరా తీశారు. అయితే అతడు చెప్పేదానికి, జరిగిన ఘటనకు ఎలాంటి సంబంధం లేదని గుర్తించారు. దీంతో అతడిని గట్టిగా విచారణ జరిపారు.మొదట నేరాన్ని అంగీకరించని మయూర్ తారపరా.. ఎవరో దుండగులు తన చేతి వేళ్లను నరికేశారని చెప్పాడు. అంతేకాకుండా చేతబడి చేసేందుకు వారు తన వేళ్లను నరికి తీసుకువెళ్లినట్లు చెప్పుకొచ్చారు. అయినప్పటికీ పోలీసులకు నమ్మకం కలగలేదు. దీంతో ఘటన జరిగిన ప్రాంతంలో ఉన్న సీసీటీవీ ఫుటేజీని పోలీసులు పరిశీలించారు. ఆ తర్వాత అతడిని గట్టిగా నిలదీయగా.. చావు కబురు చల్లగా చెప్పాడు. తనకు ఆ కంపెనీలో పని చేయడం అసలు ఇష్టం లేదని.. అందుకే కావాలనే తన వేళ్లు తానే నరుక్కున్నట్లు వెల్లడించాడు. ఇక ప్రస్తుతం అతడి పరిస్థితి బాగానే ఉన్నట్లు డాక్టర్లు వెల్లడించారు.

### జనవరి 10 నుంచి 19 వరకు
### శ్రీవారి వైకుంఠ ద్వార దర్శనాలు
# ప్రత్యేక దర్శనాలన్నీ రద్దు

మొదటి పేజి తరువాయి

ఈ నేపథ్యంలో సామాన్య భక్తులకు అధిక ప్రాధాన్యమిస్తూ టీటీడీ పలు నిర్ణయాలు తీసుకుంది. భక్తులు ఈ అంశాలను దృష్టిలో పెట్టుకుని టీటీడీకి సహకరించాల్సిందిగా విజ్ఞప్తి చేసింది.దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు. టోకెన్లు లేని భక్తులను తిరుమలకు అనుమతిస్తారు కానీ దర్శనం చేసుకునే అవకాశం ఉండదు.చంటి బిడ్డలు, వృద్ధులు, దివ్యాంగులు, రక్షణ శాఖ, ఎన్ఆర్ఐ మొదలైన విశేష దర్శనాలు ఈ పది రోజుల పాటు రద్దు.ప్రోటోకాల్ ప్రముఖులకు మినహా వీఐపీ బ్రేక్ దర్శనాలు పది రోజుల పాటు రద్దు.భారీ క్యూలైన్లు నివారించి గరిష్ట సంఖ్యలో భక్తులకు వైకుంఠ ద్వార దర్శనాలు చేయించేందుకు ఏర్పాట్లు. గోవిందమాల ధరించిన భక్తులకు ఎలాంటి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు ఉండవు. దర్శన టోకెన్లు ఉన్న భక్తులను మాత్రమే దర్శనాలకు అనుమతిస్తారు.భక్తులకు కేటాయించిన టైమ్ స్లాట్ ప్రకారమే క్యూలైన్ల వద్దకు చేరుకోవాలని సూచన.మాజీ ప్రజాప్రతినిధులు, మాజీ బ్యూరోక్రాట్లు, మాజీ ఛైర్మన్ లను వైకుంఠ ఏకాదశి రోజున దర్శనాలకు అనుమతించరు. జనవరి 11 నుంచి 19వ తేదీ వరకు వీరిని దర్శనాలకు అనుమతిస్తారు.3 వేల మంది యువ శ్రీవారి సేవకులను, అవసరమైన మేరకు యువ స్కౌట్స్, గైడ్స్ ను నియమించుకుని వారి సేవలను క్యూలైన్ల నిర్వహణకు వినియోగించుకుంటారు.టీటీడీ 'డయల్ యువర్ ఈవో' కార్యక్రమం డిసెంబరు 28వ తేదీ ఉదయం 9 నుంచి 10 గంటల వరకు తిరుమల అన్నమయ్య భవనంలో జరుగనుంది. ఈ కార్యక్రమంలో భక్తులు తమ సందేహాలను, సూచనలను టీటీడీ ఈవో జె.శ్యామలరావుకు ఫోన్ ద్వారా నేరుగా మాట్లాడి తెలుపవచ్చు. ఇందుకు భక్తులు సంప్రదించవలసిన నెంబరు 0877-2263261.టీటీడీ ఉద్యోగులందరికీ త్వరలోనే నేమ్ బ్యాడ్జ్ ఏర్పాటు చేయాలని భావిస్తున్నామని ఛైర్మన్ బీఆర్ నాయుడు తెలిపారు. కొందరు ఉద్యోగులు భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని తన దృష్టికి వచ్చిందన్నారు. భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తించే ఉద్యోగులపై చర్యలకు వెనుకాడబోమన్నారు. ఈ నేమ్ బ్యాడ్జ్ ద్వారా భక్తుల పట్ల అమర్యాదగా వ్యవహరించిన వారిని గుర్తించే అవకాశం ఉంటుందన్నారు. శ్రీనివాసుని దర్శనం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తుల పట్ల బాధ్యతాయుతంగా, అంకితభావంతో టీటీడీ ఉద్యోగులు ప్రవర్తించేందుకు ఈ బ్యాడ్జ్ విధానం ఉపయోగకరంగా ఉంటుందని భావిస్తున్నామన్నారు. టీటీడీ అన్ని విభాగాల్లో పనిచేసే ప్రతీ ఉద్యోగికి ఈ నేమ్ బ్యాడ్జ్ త్వరలోనే ఇచ్చేందుకు ప్రయత్నం చేస్తామన్నారు.

# వైసీపీ నిరసనలపై
# మంత్రి నాదెండ్ల మనోహర్ సెటైర్లు

మొదటి పేజి తరువాయి

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతుల సంక్షేమానికి పెద్దపీట వేసిందని, ధాన్యం కొనుగోలులో అనేక సంస్కరణలు తీసుకువచ్చినట్లు నాదెండ్ల వివరించారు. వైసీపీ ప్రభుత్వం బకాయిలు చెల్లించకుండా రైతులను మోసం చేసిందని, ఆ బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుని పరిష్కరించిందని పేర్కొన్నారు. సీజన్ ప్రారంభం నుంచి ఇప్పటివరకు 16,34,151 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించినట్లు ఆయన తెలిపారు. రైతులకు మద్దతుగా నిలబడే ప్రభుత్వం ఏదో ప్రజలకు తెలుసునని నాదెండ్ల అభిప్రాయపడ్డారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నదాతల సంక్షేమం కోసం కృషి చేస్తున్నారని ఆయన వెల్లడించారు. గత ఖరీఫ్ సీజన్‌తో పోలిస్తే ఈ ఏడాది ధాన్యం కొనుగోలులో గణనీయమైన పురోగతి సాధించామని వివరించారు.సంక్రాంతి పండుగకు ముందు రైతులు ఆర్థికంగా సంతోషంగా ఉండేలా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు దళారుల ఒత్తిడి వల్ల తక్కువ ధరకే తమ ధాన్యం విక్రయించకూడదని నాదెండ్ల సూచించారు. ధాన్యం విక్రయాల విషయంలో ఎవరైనా రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తీసుకోవడం ఖాయమని ఆయన హెచ్చరించారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని, వారికి తగిన న్యాయం చేయడమే తమ ప్రభుత్వ లక్ష్యమని నాదెండ్ల మనోహర్ స్పష్టంచేశారు. రైతుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, రాబోయే రోజుల్లో మరింత పటిష్టంగా వ్యవస్థలను మెరుగుపరుస్తామని ఆయన హామీ ఇచ్చారు.

## సంచలనం : రికార్డు క్రియేట్ చేస్తున్న టీడీపీ

మొదటి పేజి తరువాయి

ప్రతి నలుగురిలో ఒకరు టీడీపీ సభ్యత్వం పొందే పరిస్థితి రావాలని చంద్రబాబు అన్నారు. తెలుగుదేశం కార్యకర్తలకు సంక్షేమం అందించడంతో పాటు రాజకీయంగా, ఆర్థికంగా ఎంపవర్ చేసే కార్యక్రమాన్ని పూర్తి స్థాయిలో అమలు చేస్తామన్నారు. స్కిల్ డవలెప్మెంట్, అవకాశాలు కల్పించడం, ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలకు ప్రాధాన్యత క్రమంలో అందించడం ద్వారా ఆర్థికంగా వాళ్లు నిలదొక్కుకునే కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని సిఎం అన్నారు. కేవలం వెల్ఫేర్ మాత్రమే కాకుండా కార్యకర్తల తలసరి ఆదాయం పెంపుకు చర్యలు తీసుకుంటామని చంద్రబాబు అన్నారు. దీనిపై ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టనున్నట్లు చంద్రబాబు నాయుడు తెలిపారు.

## ఎన్నికలు జరిగేది 2029 లోనే : చంద్రబాబు

మొదటి పేజి తరువాయి



ఏదిపడితే అది మాట్లాడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.వైసీపీ నేతలు ప్రజల్లో ఎప్పుడో విశ్వసనీయత కోల్పోయారు. వైసీపీ చేసే నాటకాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారు. రాష్ట్రంలో సుస్థిర ప్రభుత్వం కొనసాగుతోంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్‌ను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వర్సిటీలు, కళాశాలలు, పాఠశాలలతో పాటు ప్రతిచోటా చర్చ జరగాలి. విజన్ 2020 సాకారమైన తీరు నేటి తరం తెలుసుకోవాలి. గత పరిస్థితులను బేరీజు వేస్తే విప్లవాత్మక మార్పులు అందరికి కనిపిస్తున్నాయి' అని చంద్రబాబు వివరించారు.2047 లోనూ ఇదే పునరావృతం అవుతుంది. స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ ఒక రోజు పెట్టి వదిలేసేది కాదు. భవిష్యత్ తరాల బాగు కోసం చేసే ప్రయత్నంలో అందరు భాగస్వామ్యం కావాలి. రేపటి తరం భవిష్యత్తు కోసమే విజన్ 2047. సాగునీటి సంఘాలు, సహకార, ఇతరత్రా ఎన్నికలు షెడ్యూల్ ప్రకారమే జరుగుతున్నాయి. ఈసారి కలెక్టర్ల సదస్సులో ఎన్నో మార్పులు తీసుకొస్తాం' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు.సుదీర్ఘ సమీక్షలకు తావివ్వకుండా ప్రశ్నలు, సమాధానాల రూపంలో నిర్వహిస్తాం. ముందుగానే కలెక్టర్లు, ఎస్పీలకు చర్చ అంశాలు పంపి సమాధానాలు కోరతాం. సమయం సద్వినియోగం, మంత్రులు, అధికారుల మధ్య సమన్వయం పెరుగుతుంది. ఆస్పత్రిలో చేరిన అద్వానీ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తున్నా. అద్వానీ నాకు దశాబ్దాలుగా అనుబంధం ఉంది. ఆనాడు ఏపీ అభివృద్ధిలో అద్వానీ సహకారం మరువలేనిది' అని చంద్రబాబు గుర్తుచేశారు.

# సాధ్యమేనా? అడ్డంకులు ఉండవా?

మొదటి పేజి తరువాయి





ఎన్నికల ప్రక్రియలను సులభతరం చేయడానికి ఆర్టికల్ 82%ూ%, 83(2), 327లను సవరించడానికి, లోక్‌సభ అలాగే రాష్ట్రాల అసెంబ్లీలకు నిబంధనల ముగింపు వాటి రద్దుకు సంబంధించిన మార్పులు ఈ సవరణలలో ఉన్నాయి. ఆర్టికల్ 327ని కూడా సవరించి వన్ నేషన్ వన్ ఎలక్షన్ అనే పదాన్ని చేర్చుతారు. ఇక మూడో బిల్లు పుదుచ్చేరి, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్‌లతో కూడిన కేంద్రపాలిత ప్రాంతాలకు ఉండే అధికారాలను సవరిస్తారు.కోవింద్ నేతృత్వంలోని ప్యానెల్ చేసిన అసలు ప్రతిపాదన రాజ్యాంగంలో కొత్త ఆర్టికల్ 324%ూ%ని చేర్చడం ద్వారా మున్సిపాలిటీలు మరియు పంచాయతీలతో సహా స్థానిక సంస్థలకు జమిలి విధానాన్ని అమలు చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఈ నిబంధనకు కనీసం సగం రాష్ట్ర అసెంబ్లీల ఆమోదం అవసరం కాబట్టి వాయిదా వేశారు. లోక్‌సభ అలాగే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు %జుజ% ఒకే ఓటర్ల జాబితాను ఉపయోగిస్తోంది. ఈ దశలో ఈ బిల్లులో ఉమ్మడి ఓటర్ల జాబితా లేదా స్థానిక సంస్థల ఎన్నికల బిల్లును ప్రస్తావించలేదంటున్నారు. రాజ్యాంగం 129 సవరణ బిల్లు అనే పేరుతో వచ్చే వారమే బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టే అవకాశం ఉంది.కేంద్రపాలిత ప్రాంతాల బిల్లుకు ఉభయ సభల్లో సాధారణ మెజారిటీ అవసరం కాగా, రాజ్యాంగ సవరణ బిల్లు ఆమోదం పొందాలంటే లోక్‌సభ అలాగే రాజ్యసభ రెండింటిలోనూ మూడింట రెండొంతుల మంది సభ్యుల మద్దతు అవసరం. లోక్‌సభలో %చీణూ% ప్రస్తుత బలం 293. 542 మంది సభ్యులు, ఒక ఖాళీ స్థానంతో మూడింట రెండు వంతుల మెజారిటీ మార్క్ 361 కంటే తక్కువగా ఉంది. ఇండియా కూటమికి 235 మంది ఎంపీల మద్దతు ఉంది.అటు రాజ్యసభలో అధికార కూటమికి 122 మంది సభ్యులు ఉన్నారు. ప్రస్తుతం ఖాళీ అయిన స్థానాల ప్రక్రియ పూర్తయిన తర్వాత సంఖ్య పెరిగే ఛాన్స్ ఉంది. రాజ్యసభలో మూడింట రెండు వంతుల మెజారిటీకి 162 ఓట్లు అవసరం. ఈ పరిస్థితుల్లో బిల్లులు ముందుకెళ్లడం కష్టంగానే ఉంది. ఎన్‌డిఎయేతర పార్టీలను ఒప్పించగలిగితేనే ముందడుగు పడే ఛాన్స్ ఉంది. సో ఈ బిల్లుకు రాజ్యసభలో గండమైతే పొంచి ఉంది.వన్ నేషన్ వన్ ఎలక్షన్ అన్నది చాలా పెద్ద సబ్జెక్ట్. ఇందులో ఉపయోగాలున్నాయి. నష్టాలున్నాయన్న వాదనలు పెరుగుతున్నాయి. అధికార పక్షం జమిలికి జై కొడుతుండగా.. విపక్షం మాత్రం తప్పుబడుతోంది. అసలు ప్రధాని మనసులో ఏముందో అని ఇంకొన్ని పార్టీలు సందేహిస్తున్నాయి. సో మొదటగా అధికార పక్షం చెబుతున్న ఉపయోగాలు చూద్దాం. ఒకేసారి ఎన్నికలు నిర్వహిస్తే ప్రజాధనం ఆదా అవుతుందని, ప్రభుత్వ ఖజానాకు మేలు జరుగుతుందంటున్నారు. మాటి మాటికి ఓట్లు వేయాల్సిన పని జనానికి తప్పుతుందంటున్నారు.అలాగే ప్రజలు, ప్రభుత్వం, అధికారుల సమయం ఆదా అవుతుందని చెబుతున్నారు. ఒక్కసారి ఎన్నికలు జరిగి ప్రజామోదంతో ప్రభుత్వం ఏర్పాటు చేసే వారు. పాలసీ మేకింగ్ పై పూర్తిస్థాయి ఫోకస్ పెట్టేందుకు ఛాన్స్ ఉంటుందంటున్నారు. మాటిమాటికీ వచ్చే ఎన్నికల కోడ్ తో అభివృద్ధి పనులకు బ్రేక్ పడకుండా ఉంటుందంటున్నారు. అంతే కాదు.. ఒకేసారి ఎంపీ, ఎమ్మెల్యే, స్థానిక సంస్థలకు ఓటు వేయడం అంటే.. జనం కూడా ఆసక్తిగా పోలింగ్ కేంద్రాలకు వస్తారని దీంతో ఓట్ల శాతం పెరుగుతుందన్న లాజిక్స్ వినిపిస్తున్నారు. ఇక వేర్వేరుగా జరిగే పోలింగ్ తో బ్లాక్ మనీ పెరుగుతుందని, జమిలితో ఆ నల్లధనం ప్రవాహానికి చెక్ పడుతుందంటున్నారు.2023 సెప్టెంబర్ 2న కోవింద్ నేతృత్వంలో జమిలీపై కమిటీ వేసింది మోడీ సర్కార్. 191 రోజులు అందరితో కమిటీ సంప్రదింపులు జరిపింది. మార్చి 14న 18,626 పేజీల రిపోర్ట్ ను కోవింద్ కమిటీ రాష్ట్రపతికి సమర్పించింది. ఈ ప్రక్రియలో మొత్తం 62 పార్టీల అభిప్రాయం కోరింది కోవింద్ కమిటీ. ఇందులో 47 రాజకీయ పార్టీలు అభిప్రాయాలు చెప్పాయి. అందులో 32 పొలిటికల్ పార్టీలు జమిలికి జై కొట్టాయి. 15 పార్టీలు వ్యతిరేకించాయి. ఎటూ తేల్చుకోలేని పార్టీలు 15 ఉన్నాయి.సో కోవింద్ కమిటీ సిఫార్సుల ప్రకారం 2 దశల్లో దేశంలో ఎన్నికలు నిర్వహించాలి. మొదటి దశలో లోక్ సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించడం, వంద రోజుల్లోపే రెండో దశలో లోకల్ బాడీ ఎలక్షన్స్ నిర్వహించాలి. అన్ని దశల ఎన్నికలకు ఒకే ఓటరు జాబితా సిఫార్సు చేసింది కమిటీ. ఒకవేళ ప్రభుత్వాలు మధ్యలో కూలితే మిగితా కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు నిర్వహిస్తారు. మధ్యలో పెడితే మధ్యంతర ఎన్నికలుగానే పరిగణించేలా సిఫార్సులు చేశారు.ఇక జమిలి ఎప్పటికి అమలులోకి వస్తుందన్నది ఉత్కంఠగా మారుతోంది. కొందరైతే 2027 అంటున్నారు. ఇంకొందరు లోక్ సభ టర్మ్ 2029 దాకా ఉంది కాబట్టి అప్పుడే ఎన్నికలు జరుగుతాయని లెక్కలు వేసుకుంటున్నారు. సో ఈ రెండింట్లో ఏది నిజమైనా%ొ% ఇప్పటి నుంచి జరగబోయే రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల పరిస్థితి ఏంటన్నది కీలకంగా మారింది. ఒకవేళ ఎన్నికలు జరిగిన 2 ఏళ్లలోనే జమిలి వస్తే ఆ శాసనసభలను డిజాల్వ్ చేసే అవకాశం ఉంటుందంటున్నారు.2025లో జార?ండ్, ఢిల్లీ, బిహార్ అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. 2026 మేలో అసోం, కేరళ, %చీ%, బెంగాల్, పుదుచ్చేరి పోల్స్, అలాగే 2027లో గోవా, మణిపూర్, పంజాబ్, %ఖూ%, ఉత్తరాఖండ్ పోల్స్ ఉంటాయి. 2027 %ణజుజ%లో గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ ఎన్నికలు ఉండగా, 2028 మేలో మేఘాలయ, నాగాలాండ్, త్రిపుర, కర్ణాటక పోల్స్, ఆ తర్వాత తెలంగాణ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్ గఢ్ ఎలక్షన్లు ఉంటాయి. సో 2029 టర్మ్ కు దగ్గరగా ఉన్నవి అడ్జస్ట్ చేసే వీలు ఉంది. మిగితా వాటి పరిస్థితి ఏంటన్నది ఇప్పటికైతే క్వశ్చన్ మార్కే.ఒకేసారి దేశమంతా ఎన్నికలంటే మాటలు కాదు. దీన్ని సరిగా నిర్వహించడానికి చాలా రోజుల ముందు నుంచి చాలా కసరత్తు చేయాల్సి ఉంటుంది. పెద్ద ఎత్తున ఈవీఎంలు, వీవీపాట్ లు రెడీ చేయడం ముఖ్యం. జమిలి పోలింగ్ కోసం చాలా మ్యాన్ పవర్ అవసరం. ఎన్నికల ఫలితాలు ఆలస్యమయ్యే ఛాన్స్ ఉందన్న వాదన ఉంది. చిన్న చిన్న ఎలక్షన్లకే హింస కట్టడి చేయలేని పరిస్థితులు కొన్ని రాష్ట్రాలు, ప్రాంతాల్లో ఉంటున్నాయి. అతి సమస్యాత్మక ప్రాంతాలను ఈసీ ప్రత్యేకంగా గుర్తిస్తుంటుంది. అలాంటిది దేశమంతా ఒకేసారి పోలింగ్ అంటే సున్నిత ప్రాంతాల్లో సెక్యూరిటీ ఒక సమస్య అంటున్నారు.నిజానికి జమిలి వంటివి అధ్యక్ష తరహా పాలన సాగే అమెరికా వంటి దేశాలకు మాత్రమే ఒకే దేశం-ఒకే ఎన్నిక విధానం పనికొస్తుందని కొందరు వాదిస్తున్నారు. అనేక జాతులు, మతాల వారుండే భారత్ కు ఇది పనికిరాదంటున్నారు. లోక్ సభ ఎన్నికలు అనగానే జనం ఒక మైండ్ సెట్ తో ఉంటారు. అసెంబ్లీ పోల్స్ అనగానే మరో లెక్కతో ఉంటారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఒక తీర్పు ఇస్తే లోక్ సభ ఎన్నికల్లో మరో తీర్పు ఇచ్చిన సందర్భాలెన్నో ఉన్నాయి. సో దీనిపై కొన్ని పార్టీలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.రెండు చట్ట సభలకు ముడివేయడం ఎంత వరకు కరెక్ట్ అని మరికొందరు అంటున్నారు. నిజానికి జమిలి ఎన్నికలు కొన్ని దేశాల్లోనే అమలు అవుతున్నాయి. వన్ నేషన్ వన్ ఎలక్షన్ పై పార్లమెంటరీ కమిటీ దక్షిణాఫ్రికాను ఉదాహరణగా చూపుతోంది. అక్కడ జాతీయ, స్థానిక స్థానాల్లో ప్రతి ఐదేళ్లకు ఒకసారి మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. స్వీడన్‌లో కూడా ప్రతి నాలుగేళ్లకు ఒకసారి నిర్ణీత తేదీల్లో మాత్రమే ఎన్నికలు జరుగుతాయి. నేషనల్ లెజిస్లేచర్, ప్రావిన్షియల్ లెజిస్లేచర్, స్థానిక సంస్థలకు సెప్టెంబర్ రెండో ఆదివారం ఎన్నికలు జరుగుతాయి. బెల్జియం, నేపాల్ లోనూ జమిలి ఎన్నికలు జరుగుతున్నాయి.తక్కువ గ్యాప్ లో ఎన్నికలు జరుగుతుంటే%ొ% దీర్ఘకాల లక్ష్యాలపై ప్రభుత్వాలు పని చేయవని, ఓటర్లను ఆకట్టుకునే తక్కువ ప్రయోజనాలు కల్పించే పనులు చేసేందుకే మొగ్గుచూపుతాయన్న వాదనను ఇంకొందరు వినిపిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికల భారాన్ని 100%, అసెంబ్లీల ఎన్నికల భారాన్ని 50% భరించాల్సి ఉంటుంది. రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ ఎన్నికల భారాన్ని 50%, స్థానిక సంస్థల ఎన్నికల భారాన్ని 100% భరించాల్సి వస్తుంది. జమిలి జరిగితే ఈ లెక్కలు మారిపోనున్నాయి.

# చైనాలో పర్వతం గుడ్లు పెడుతుందట..!!

మొదటి పేజి తరువాయి




నిరాకార శిలలు ఊడిపడతాయి. అయితే చైనాలోని ఓ పర్వతం మాత్రం గుడ్డు ఆకారంలోని శిలలను ఉత్పత్తి చేస్తోంది. ప్రతి 30 ఏళ్లకు ఓసారి ఈ పర్వతం గుడ్డు ఆకారంలో ఉండే శిలలను కిందికి జారవిడుస్తోంది.శతాబ్దాల తరబడి ఇలా జరుగుతుండటంతో స్థానికులు ఈ పర్వతానికి గుడ్లు పెట్టే పర్వతం గా పేరు పెట్టారు. ఈ పర్వతం వెనుక ఉన్న అసలు వాస్తవం గురించి ఇప్పటికీ శాస్త్రవేత్తలు కనుగొనే పనిలో ఉన్నారు. అయితే ఈ పర్వతం గురించి చైనా పురాణాల్లో ప్రస్తావన ఉంది. మరి ఈ గుడ్లు పెట్టే పర్వతం విశేషాలు ఇప్పుడు తెలుసుకుందాం.చైనాలోని గుజాయ్ ప్రావిన్సులోని గులు అనే మారుమూల గ్రామంలో ఈ పర్వతం ఉంది. ఈ పర్వతంలో చాన్ దా యా అని పవిత్రంగా భావించే కొండ నుంచి గుడ్డు ఆకారంలో ఉన్న శిలలు ఉత్పత్తి అవుతున్నాయి. కేవలం 6 మీటర్ల వెడల్పు, 20 మీటర్ల పొడవు ఉండే ఈ చాన్ దా యా కొండ నుంచి గుడ్డు ఆకారంలోని శిలలు ఎలా వస్తున్నయో సైంటిస్టులు సైతం వివరించలేకపోతున్నారు.డార్క్ బ్లూ రంగులో ఉండే ఒక్కో గుడ్డు సైజు 20 నుంచి 60 సెంటీమీటర్లు, బరువు సగటుగా 600 పౌండ్లు(సుమారు 2.7 కిలోలు) ఉంటుంది. కొన్ని శిలలు ఎంతో మృదువుగా ఉండటంతో పాటు సూర్యరశ్మిని సైతం రిఫ్లెక్ట్ చేసేంత స్పష్టంగా ఉంటాయట.చాన్ దా యా కొండను ఇక్కడి స్థానికులు ఎంతో పవిత్రంగా భావిస్తారు. వందల ఏళ్ల నుంచి ఇక్కడ ప్రజలు జీవిస్తుండటంతో ఇప్పటివరకు ఈ కొండ నుంచి 100కు పైగా గుడ్లు నేలకు జారాయట. దీంతో ఈ గుడ్లను అదృష్టానికి చిహ్నంగా పరిగణిస్తారు. అందుకే ఈ రాళ్లను పూజిస్తారు. దాదాపు ప్రతి ఇంటికి ఒక గుడ్డు శిల ఉంటుందట. ఇవి దుష్టశక్తుల నుంచి తమను, తమ ఇళ్లను కాపాడతాయని వీరి నమ్మకం.వాతావరణంలో మార్పులు, ఉష్ణోగ్రత, బలమైన గాలులు, పీడనం ప్రభావంతో గుడ్లు పెట్టే పర్వతం క్రమంగా కుంగిపోతుంది. ఈ పర్వతం పూర్తిగా సిలికాన్ డై ఆక్సైడ్‌తో నిండి ఉండటమే ఈ గుడ్డు శిలలకు కారణం కావొచ్చని ప్రాథమికంగా భావిస్తున్నారు.కాలక్రమంలో మరిన్ని గుడ్డు శిలలు కిందకి జారిపడతాయని జియోలజిస్టులు అంచనా వేస్తున్నారు. కిందపడిన గుడ్లను సేకరించకపోతే అవి భూమిలోనే రాళ్లుగా ఏర్పడే అవకాశం ఉందని కూడా శాస్త్రవేత్తలు చెపుతున్నారు.గుడ్డు శిలలను ఉత్పత్తి చేసే మిగతా పర్వతాలు ఉన్నాయో లేదో ప్రస్తుతానికి స్పష్టత లేదు. కానీ అక్కడి భూ వాతావరణాన్ని బట్టి ఇలాంటి పర్వతాలు ఉండే అవకాశం ఉంది. అటు సముద్రం, ఇటు భూమిలో ఎక్కువ శాతంలో సిలికాన్ డై ఆక్సైడ్ ఉండటంతో గుడ్డు శిలలను ఉత్పత్తి చేసే పర్వతాలు పుట్టుకు రావొచ్చని జియాలజిస్టులు అంచనా వేస్తున్నారు. అయితే ప్రస్తుతానికి ఈ గుడ్లు పెట్టే పర్వతం ఇంకా మిస్టరీగానే ఉంది.

# ఏపీలో 1200 మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ ప్లాంట్

మొదటి పేజి తరువాయి



ఎస్ఏఈఎల్ సంస్థ ప్రతినిధులు భేటీయై చర్చించారు. దీనిపై త్వరలోనే క్లారిటీ రానుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల తెచ్చిన ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ 2024కి అంతర్జాతీయ స్థాయిలో స్పందన వస్తోంది. ఈ క్రమంలోనే.. ఆంధ్రప్రదేశ్‌కు మరో అంతర్జాతీయ పరిశ్రమ వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఏపీలో ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ పెట్టుబడులు పెట్టనున్నట్లు సమాచారం. ఏపీలో ఎస్ఏఈఎల్ 1200 మెగావాట్ల సామర్థ్యం కలిగిన ప్లాంట్ నిర్మాణం చేపట్టనుంది. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు చేపట్టనున్నారు. ఎస్ఏఈఎల్ ప్రతినిధులు ఇటీవల ఏపీ విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్‌తో భేటీ అయ్యారు. ఈ భేటీలో ఏపీలో సోలార్ ఎనర్జీ రంగంలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, చెత్త నుంచి విద్యుత్ తయారీ కార్యక్రమాలు, సోలార్ ప్యానెళ్ల తయారీ రంగం గురించి చర్చించారు. అనంతరం ఏపీలో 1200 మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ కెపాసిటీ ప్రాజెక్టు చేపట్టాలని ఎస్ఏఈఎల్ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. రెండు దశల్లో ఈ ప్రాజెక్టు చేపట్టాలని నిర్ణయించినట్లు సమాచారం.అనంతరం ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్‌తో ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ ప్రతినిధులు శనివారం భేటీ అయ్యారు. ఈ విషయాన్ని నారా లోకేష్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ ఎండీ సుఖ్‌బీర్ సింగ్‌తో భేటీ జరిగిందన్న నారా లోకేష్.. ఏపీలో ఎస్ఏఈఎల్ రెండు దశల్లో 1200 మెగావాట్ల రెన్యువబుల్ ఎనర్జీ కెపాసిటీ ప్రాజెక్టు చేపట్టనున్నట్లు పేర్కొన్నారు. తొలివిడతగా 600 మెగావాట్ల ప్రాజెక్టు చేపట్టనున్నట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవలే క్లీన్ ఎనర్జీ పాలసీ తీసుకువచ్చిందన్న నారా లోకేష్.. ఈ పాలసీ తెచ్చిన తర్వాత వస్తున్న తొలి ప్రాజెక్టు ఇదేనంటూ సంతోషం వ్యక్తం చేశారు.అలాగే చెత్త నుంచి విద్యుత్ తయారు చేసే ప్రణాళికపైనా ఎస్ఏఈఎల్ ప్రతినిధులతో చర్చించామన్న నారా లోకేష్.. వ్యవసాయ వ్యర్థాలను ఉపయోగించి విద్యుత్ తయారు చేసే అంశంపై ఆలోచిస్తున్నట్లు చెప్పారు. ఎన్డీబీ బ్యాంక్ ప్రతినిధులతోనూ నారా లోకేష్ భేటీ అయ్యారు.మరోవైపు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతోనూ ఎస్ఏఈఎల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ప్రతినిధులు భేటీ అయ్యారు. సచివాలయంలో చంద్రబాబును కలిసిన ఎన్డీబీ బ్యాంక్, ఎస్ఏఈఎల్ ప్రతినిధులు వివిధ అంశాలపై చంద్రబాబుతో చర్చించారు. రెన్యువబుల్ ఎనర్జీ రంగంలో లీడింగ్ కంపెనీలు అయిన ఎస్ఏఈఎల్ ప్రతినిధులతో భేటీ కావటం సంతోషంగా ఉందన్న సీఎం చంద్రబాబు.. ఏపీలో ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ పాలసీ కింద పెట్టుబడులు పెట్టేందుకు ఉన్న అవకాశాలపై చర్చించినట్లు ట్వీట్ చేశారు.

# చంద్రబాబుకు సంపద సృష్టించే శక్తి లేదు

మొదటి పేజి తరువాయి

సంపద సృష్టి అటుంచి ప్రభుత్వ ఆస్తులను అమ్మేసి సంపదను ఆవిరి చేస్తుంటాడని వివరించారు. ప్రభుత్వంలో సృష్టించిన ఆస్తులను చంద్రబాబు తన వారికి అమ్మేసేందుకు ప్రయత్నిస్తున్నారని జగన్ ఆరోపించారు. పేదరిక నిర్మూలన అమలు కార్యక్రమాలన్నింటినీ తీసివేసి... పేదలను మరింత పేదలుగా తయారుచేస్తున్నాడని... మరి చంద్రబాబుకు విజన్ ఉందని ఎలా అనుకుంటారు? అంటూ జగన్ ధ్వజమెత్తారు. "విజన్-2047 పేరిట చంద్రబాబు మరోసారి పబ్లిసిటీ స్టంట్ కు దిగారు. ప్రజలను మాయచేయడానికి ఇదొక ఎత్తుగడ. 1998లో కూడా చంద్రబాబు ఇలాగే విజన్-2020 పేరిట డాక్యుమెంట్ తెచ్చారు. రాష్ట్ర చరిత్రలో అదొక చీకటి అధ్యాయం. రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు, పనుల కోసం వలసలు వెళ్లారు, ఉపాధి లేక, ఉద్యోగాల్లేక ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. వీటన్నింటినీ దాచిపెట్టి చంద్రబాబు తన విజన్ కోసం నడిపించిన ప్రచారం అంతా ఇంతా కాదు. అప్పటి స్విట్జర్లాండ్ ఆర్థికమంత్రి పాస్కల్ హైదరాబాద్ వచ్చిన సమయంలో... ఇలా విజన్ డాక్యుమెంట్ల పేరిట అబద్ధాలు చెబితే మా దేశంలో అయితే జైలుకు గానీ, ఆసుపత్రికి గానీ పంపిస్తామని అన్నారు. చివరికి ప్రజలు కూడా ఆ డాక్యుమెంట్ ను వ్యతిరేకించారు. 2014లోనూ చంద్రబాబు విజన్-2029 అన్నారు... అది కూడా ప్రచార ఆర్భాటంగానే మిగిలిపోయింది" అని జగన్ విమర్శనాస్త్రాలు సంధించారు. ఈ మేరకు భారీ ట్వీట్ చేశారు.

## మనిషికి మరపు సహజం... కానీ...!: పవన్ కల్యాణ్

డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసిన పవన్ కల్యాణ్ ఆ మహనీయుడికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పొట్టి శ్రీరాములు ఒక జాతికి, ఒక కులానికి నాయకుడు కాదని... ఆయన ఆంధ్ర జాతికి నాయకుడు అని కీర్తించారు. పొట్టి శ్రీరాములు విగ్రహానికి నివాళులు అర్పించాలంటే ఆర్య వైశ్య సమాజానికి వెళ్లే అవసరం లేకుండానే ఆయనను గౌరవించుకునేలా ఉండాలని పేర్కొన్నారు. అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సభలో ఆయనకు చేతులెత్తి నమస్కరిస్తున్నానని తెలిపారు. "మనిషికి మరపు సహజం. మనకు అన్నం పెట్టినవారిని, మనకు తోడుగా నిలిచిన వారిని, మనకు అండగా నిలబడిన వారిని మర్చిపోతారు... కానీ అలాంటి వారిని గుర్తుపెట్టుకోవడం చాలా అవసరం. మనం ఎక్కడ్నించి వచ్చాం అనేది మర్చిపోకూడదు. రాష్ట్ర విభజన జరిగిన తర్వాత పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం విలువ ఏంటో అర్థమైంది. పొట్టి శ్రీరాములు 56 రోజుల పాటు కఠోర ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి ఆంధ్ర రాష్ట్రం సాకారమయ్యేలా చేశారు. కానీ పొట్టి శ్రీరాములు ఆత్మ బలిదానం తర్వాత ఆయన భౌతికకాయాన్ని మోయడానికి నలుగురు కూడా లేని పరిస్థితి బాధాకరం. ఘంటసాల వంటి మహానుభావులు కొంతమంది ఆ రోజు ముందుకొచ్చారు. ఆయన త్యాగ ఫలితమే ఆంధ్ర రాష్ట్రం. పొట్టి శ్రీరాములు చేసిన త్యాగం ప్రతి తరానికి గుర్తుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు మాకు క్యాబినెట్ సమావేశంలో చెప్పారు. ఆ మహనీయుడి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని సూచించిన చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను" అంటూ పవన్ పేర్కొన్నారు.

## నీటి సంఘముల ఆయకట్టు చైర్మన్ గా గొట్టం రఘురామిరెడ్డి ఏకగ్రీవం



దోర్నాల, మండలం రిపోర్టర్ -ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా పెద్దారవీడు మండలం పెద్దారవీడు గ్రామ నీటి సంఘముల ఆయకట్టు చైర్మన్ గా గొట్టం రఘురామిరెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రఘురామిరెడ్డికి అభినందనలు తెలిపారు.

## ఎంఎల్ఏ తాటిపర్తి క్యాంపు కార్యాలయంలో ఘనంగా అమరజీవి పొట్టి శ్రీరాములు వర్దంతి నిర్వహించిన వైసీపీ శ్రేణులు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్): ఆంధ్రరాష్ట్ర సాధనకోసం నిరాహారదీక్షచేసి ప్రాణాలు అర్పించిన మహాత్యాగమయి పొట్టి శ్రీరాములని యర్రగొండపాలెం మండల వైసీపీ అధ్యక్షులు కొప్పర్తి ఒబుల్ రెడ్డి అన్నారు. యర్రగొండపాలెం పట్టణంలోని ఎంఎల్ఏ తాటిపర్తి చంద్రశేఖర్ క్యాంపు కార్యాలయ ఆవరణలో పొట్టిశ్రీరాములు వర్దంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ మండల అధ్యక్షులు ఒబుల్ రెడ్డి పూలమాలవేసీ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆంధ్రరాష్ట్రం ఎర్పాటుకోసం అమరణ నిరాహారదీక్షచేసి ప్రాణాలను అర్పించిన మహాపురుషుడని కొనియాడారు. పదవుల కోసం కాకుండగా సత్యము ధర్మము అహింస హరిజనోద్ధరణ అనే ఆశయాలకోసం జీవితాంతం క్రృషిచేసిన మహానీయుడని అన్నారు. ఈ కార్యాక్రమంలో జిల్లాపరిషత్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ సాబిర్ బాష , వైస్ యంపిపి మందుల ఆదిశేషు మురారిపల్లె సర్పంచ్ ఏకుల ముసలారెడ్డి , యర్రగొండపాలెం సర్పంచ్ అరుణబాయి, గంజివారిపల్లె సర్పంచ్ దుగ్గెం పూడి సుబ్బారెడ్డి, చెన్నంపల్లి సర్పంచ్ ,తమ్మినేని సత్యానారయణరెడ్డి , మెగుళ్ళపల్లి సర్పంచ్ కర్నాటి వెంకటేశ్వరరెడ్డి , తమ్మడపల్లె సర్పంచ్ ఇలాకోటి శివారెడ్డి , గురిజెపల్లి సర్పంచ్ పిలిఫ్స్, కాశీ తదితరులు ఉన్నారు

## దోర్నాలలో పొట్టి శ్రీరాములు వర్ధంతి



దోర్నాల, మండలం రిపోర్టర్ - ఆవులయ్య (శుభోదయం న్యూస్): ప్రకాశం జిల్లా దోర్నాల మండలంలో "శాఖ గ్రంధాలయం" దోర్నాలశాఖా గ్రంధాలయం దోర్నాల నందు తేదీ 15 12 20 24. ఆదివారం న ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసము అందులోనూ తెలుగువారి కోసము ఆమరణ నిరాహార దీక్షతో ప్రాణ త్యాగం చేసిన స్వర్గీయ శ్రీ పొట్టి శ్రీరాములు గారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటమునకు శ్రీ ఎన్ శివ కోటేశ్వరరావు పంచాయతి సెక్రటరీ దోర్నాల వారిచే పూలమాలవేసి నివాళులర్పించడం జరిగినది. తదుపరి గ్రంథపాలకుడు డి వెంకటసుబ్బారెడ్డి పొట్టి శ్రీరాములు గురించి వివరించడం జరిగినది.

## కోడి పందెం రాయుళ్లపై మెరుపు దాడి : ఎస్సై టి కిషోర్ బాబు





పామూరు, మండలం రిపోర్టర్ - బండి రమేష్ (శుభోదయం న్యూస్): పామూరు మండలంలోని గోపాలపురం గ్రామ పొలాల్లో కోడిపందెం రాయులపై ఆదివారం ఎస్ఐ టి.కిషోర్ బాబు మెరుపు దాడి చేసి ఐదు బైకులు మూడు కోళ్లు మరియు 3500 నగదు సీజ్ చేసి మరియు ముగ్గురిని అరెస్టు చేయడం జరిగినది ఈ కార్యక్రమంలో ఎ ఎస్సై ముల్లా కానిస్టేబుల్స్ నారాయణ ప్రసాద్ హొూమ్ గార్డ్స్ రమణయ్య మరియు వెంకటేష్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వైఎస్ఆర్సిపి కార్యాలయంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి వేడుకలు



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్) : అమరజీవి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన కనిగిరి ప్రాంత వాసి స్వాతంత్ర సమరయోధుడు పొట్టి శ్రీరాములు 72 రెండవ వర్ధంతి సందర్భంగా పామూరు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన మండల వైసీపీ నాయకులు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు కనిగిరి ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం కనిగిరి వాసులకు గర్వకారణమని అన్నారు.. వారి పోరాట స్ఫూర్తి పతిమ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు..ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అంబటి కొండారెడ్డి, గట్లా విజయభాస్కర్ రెడ్డి, గడ్డం వెంకట నారాయణ రెడ్డి, దండు నారాయణ రెడ్డి,ఎస్టీ సెల్ నాయకులు శ్రీరామ్ శ్రీనివాసులు,షైక్ గయాజ్,రసూల్ ఖాన్,షైక్ వసీమ్, షైక్ సోయల్ తదితరులు పాల్గొన్నారు..

## వైరస్ సోకిన ఆవులకు వైద్యం చేసిన పశు వైద్యులు డాక్టర్ సాయి



పామూరు, మండల రిపోర్టర్ బండి రమేష్ (శుభోదయం న్యూస్ ): పామూరు పట్టణంలో ఆవులకు చుక్క వైరస్ సోకి బాధపడుతున్నాయి. పలు ఆవులు రోగానికి గురైనవేని తెలుసుకుని పశు వైద్యులు డాక్టర్ సాయి వారి సిబ్బంది ఫౌండర్ భాషా సహకారంతో ఆదివారం మదన వేణుగోపాల స్వామి దేవస్థానం ఆవరణంలో ఆవులకు వైద్యం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్య నిర్వహణ అధికారి శ్రీ గిరిరాజు నరసింహబాబు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రకాశం జిల్లా జూనియర్ బాలికల కబడ్డీ జట్టు ఎంపిక



సింగరాయకొండ, మండల రిపోర్టర్ పసుమర్తి - జాలయ్య (శుభోదయం న్యూస్ ):ప్రకాశం జిల్లా జూనియర్ బాలికల కబడ్డీ జట్టును పాకల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎంపిక చేసినట్లు ప్రధానోపాధ్యాయులు డి వి స్ ప్రసాద్ తెలిపారు.ఈ జట్టు 50 వ ఆంధ్ర రాష్ట్ర అంతర్ జిల్లాల జూనియర్ బాల బాలికల కబడ్డీ టోర్నమెంట్ లో పాల్గొనున్నట్లు ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు కుర్రా.భాస్కరరావు సెక్రెటరీ పూర్ణ చంద్రరావు తెలిపారు. ఈ సెలక్షన్స్ ప్రక్రియను ప్రకాశం జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు జి.శ్రీనివాసరావు జాయింట్ సెక్రెటరీలు పిల్లి హజరత్తయ్య ,ఎం.డి హాజీరా బేగం కార్యవర్గ సభ్యులు కె.శ్రీలక్ష్మి పర్యవేక్షించారు. వీరు తూర్పుగోదావరి జిల్లా రావులపాలెం లో 22/12/24 నుండి 25/12/24 వరకు జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనున్నారు ఎంపికైన జట్టు వివరాలు:- వి.అర్చన,కె.భూమిక,కె.నందిని,కె.విజయలక్ష్మి, కె.త్రిగుణ,కె.సిపోరా,వి.కార్తీక,పి. స్వాతి,వి.ధనలక్ష్మి( పాకల)కె.నిరీష (కరేడు) కె.పుష్ప, కె.గాయత్రి (వేటపాలెం) డి.హాసన్ బీ (మార్కాపూర్) డి.జోష్ణ ప్రియ (వై.డి.పాడు )ఎ.సాయిలత (చీమకుర్తి)

## అమరజీవి పొట్టి శ్రీరాములుకి నివాళులర్పించిన ఎరిక్షన్ బాబు



ఎర్రగొండపాలెం, మండల రిపోర్టర్ - నారాయణ (శుభోదయం న్యూస్):యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అమరజీవి పొట్టి శ్రీరాములు చిత్రపటానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ప్రాణ త్యాగం చేసిన పొట్టి శ్రీరాములు త్యాగం మరువలేనిదని. ప్రతి ఒక్కరూ అయన ఆశయాల సాధన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీడీపీ ఆర్యవైశ్య నాయకులు, తెలుగుదేశం పార్టీ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రూ. 35 వేలు విలువైన మైక్ సెట్ అందజేసిన ఎంజీ రెడ్డి




తనకల్లు, (శుభోదయం న్యూస్): మండల పరిధిలోని దేవలంతాండాలో ఉన్న విశ్వవాణి చర్చి కి రూ. 35 వేలు విలువైన మైక్ సెట్ ను ప్రముఖ పారిశ్రామిక వేత్త ఎంజీ రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాదర్ కళ్యాణ్ కుమార్ మాట్లాడుతూ తన చిన్ననాటి స్నేహితుడు పశ్చిమ గోదావరి జిల్లా కొవ్వూరుకు చెందిన విజయకుమార్ రాజు జ్ఞాపకార్థం పారిశ్రామిక వేత్త ఎంజీ రెడ్డి రూ. 35 వేలు విలువజేసే మైక్ సెట్ ను అందజేయడం హర్షి0చదగిన విషయమని కొనియాడారు. ఇప్పటికే ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి ప్రజల మన్ననలు పొందిన ఎంజీ రెడ్డి కుటుంబానికి యేసు ప్రభువు దీవెనలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామని తెలిపారు. చర్చికి మైక్ సెట్ అందజేయాలని కోరిన వెంటనే స్పందించిన ఎంజీ రెడ్డికి ఈ సందర్భంగా భక్తులు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేసారు. కార్యక్రమంలో నాయకులు సమరసింహారెడ్డి, వినోద్ కుమార్, లక్ష్మి నారాయణ, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## రేపు లింగనేని దొడ్డిలో.... 15వ వార్షికోత్సవ ఆరాధన క్రిస్మస్ పండుగలు....



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని లింగనేని దొడ్డి గ్రామంలో గ్రామ పెద్దలు సమక్షంలో సుంకన్న ఆద్వర్యంలో గ్రామంలో స్థానికంగా ఉన్న చర్చి ప్రాంగణంలో చర్చి సంఘం వారి సమక్షంలో 15వ వార్షికోత్సవ క్రిస్మస్ ఆత్మీయ ఆరాధన పండుగలు ఈనెల 17 వ తేది మంగళవారం ఉదయం జరుగుతున్న సందర్భంగా చర్చి నిర్వాహకులు రెవ.సుంకన్న కుటుంబీకుల ఆద్వర్యంలో క్రిస్మస్ పండుగ వేడుకలు జరుగుతున్న సందర్భంగా గ్రామ పెద్దలు సంఘ సభ్యులు వివిధ గ్రామాల నుంచి వచ్చే సంఘం పెద్దలు క్రిస్మస్ పండుగ వేడుకలలో పాల్గొని 15వ వార్షికోత్సవ క్రిస్మస్ ఆత్మీయ ఆరాధన పండుగను విజయవంతంగా చేయాలని లింగనేని దొడ్డి సంఘా పెద్దలు సుంకన్నా మరియు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

## లింగనేని దొడ్డిలో ఘనంగా జరిగిన గౌతమ ముని రథోత్సవం వేడుకలు...



తుగ్గలి,మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండలం పరిధిలోని లింగనేని దొడ్డి గ్రామ పరిసర ప్రాంతాలలో ఉన్న గద్వాల కొండలో వెలసిన శ్రీ గౌతమ మహర్షి ముని రంగడు తిరునాళ్ళు మూడు రోజుల నుంచి వేలాది మంది భక్తులు సమక్షంలో గ్రామ పెద్దల సమక్షంలో మండల పోలీసుల అధికారుల నేతృత్వంలో ఎటువంటి ఆటంకాలు లేకుండా భారీ జన సందోహం నడుమ గౌతమ మహర్షి ముని రంగడు రథోత్సవాన్ని మేళ తాళాలతో సన్నాయి వాయిద్యాలతో బారి ఊరేగింపుగా తరలించి అంగరంగ వైభవంగా రథోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు.అనంతరం స్వాముల వారి భక్తులు వేలాదిగా తరలి వచ్చి పూజా కార్యక్రమాలు చేసి మొక్కులు తీర్చుకున్నారు.

## నీటి కోసం రాళ్లపాడు ప్రాజెక్టు కుడికాలు వద్ద రైతులు ఆందోళన స్తంభించిపోయిన ట్రాఫిక్



లింగసముద్రం మండలం సురేష్ (శుభోదయం న్యూస్ ): కందుకూరు నియోజకవర్గం లింగసముద్రం మండలం లోని రాళ్లపాడు ప్రాజెక్టు వద్ద కుడికాలువ ఆయకట్టు రైతులు ఆందోళన చేశారు చిన్నపని పెదపవని మేదరమెట్ల పాలెం ఉన్న రైతులు వారి యొక్క పొలాలకు నీరు అందక నాట్లు ఎండిపోతున్నాయని కుడికాలువ గేటు ఇంకా సమస్య పరిష్కరించకపోవడంతో రైతులు మధ్యాహ్నం రెండు గంటల నుంచి



రోడ్డుమీద బైఠాయించి ఆందోళన చేశారు. కుడి కాలువ గేటు మరమ్మత్తులో ఉండగా గత రెండు రోజుల క్రితం టెక్నీషియన్ వచ్చి ప్రయత్నించినప్పటికిని కొంతమేర లేచి మరలాగిపోయింది త్వరగా దాన్ని పరిష్కరించి మాకు నీరు అందించవలసినదని రైతులు ఆందోళన చేస్తున్నారు. రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి కల్పించుకొని ఈ సమస్యను తరగతిగా పరిష్కరించాలని లేకపోతే ఆందోళన ఉద్ధృతం చేస్తామని రైతులు వాపోయారు చేపల మీద చూపించినటువంటి ప్రేమ రైతుల పంట పొలాల మీద నిర్లక్ష్యం వహించిన అధికారులు వెంటనే వాళ్ళని శిక్షించవలసిందిగా రైతులు మాట్లాడారు 16 వేల ఎకరాలు ఎండిపోతున్నాయని రైతు ఆందోళన చేశారు.

## కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా పొట్టి శ్రీరాములు వర్ధంతి





కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాదరావు (శుభోదయం న్యూస్): అమరజీవి ఆంధ్ర రాష్ట్ర అవతరణ కోసం ఆమరణ నిరాహార దీక్ష చేసిన కనిగిరి ప్రాంత వాసి స్వాతంత్ర సమరయోధుడు పొట్టి శ్రీరాములు 72 రెండవ వర్ధంతి సందర్భంగా కనిగిరి వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ ఆదేశాలతో వైసిపి నాయకులు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అమరజీవి పొట్టి శ్రీరాములు కనిగిరి ప్రాంతానికి చెందిన వ్యక్తి కావడం కనిగిరి వాసులకు గర్వకారణమని అన్నారు వారి పోరాట స్ఫూర్తి పతిమ నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, కనిగిరి జెడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి, కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం,మాజీ పిడిసిసి బ్యాంక్ చైర్మన్ వై ఎమ్ ప్రసాద్ రెడ్డి,కనిగిరి మున్సిపల్ వైస్ చైర్మన్ మాణిక్యాలరావు, హెచ్ఎంపాడు సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, వెలిగండ్ల మండలం సీనియర్ నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి,పిల్లి లక్ష్మీనారాయణ రెడ్డి, తొగట క్షత్రియ మాజీ కార్పొరేషన్ డైరెక్టర్ సిగ కృష్ణారావు,దర్శి ఫణి కుమార్,బచ్చు వెంగళరావు, వాణిజ్య విభాగం నాయక

## ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక 'అమరజీవి'



రెంటచింతల, మండల రిపోర్టర్ - శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : తెలుగువారి ఆత్మాభిమానం, ఆత్మగౌరవం కోసం ఆత్మార్పణ చేసిన అమరజీవిగా, ఆంధ్రుల ఆత్మగౌరానికి ప్రతీకయైన పొట్టి శ్రీరాములు నిత్యస్మరణీయుడని పలువురు వక్తలు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసి ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతిని రెంటచింతలలో ఆదివారం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. రామాలయం సెంటర్లో గల అమరజీవి విగ్రహానికి మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు ఏచూరి వెంకట సైదయ్య, మండల బీజేపీ అధ్యక్షుడు ఎస్ పుల్లారెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నేత కర్నాటి కోటయ్య



తదితరులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. మెయిన్ రోడ్ సెంటర్లో గల పొట్టి శ్రీరాములు విగ్రహానికి వాసవీ కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ అధ్యక్షులు కట్టమూరి వెంకట నాగేశ్వరరావు, ఆర్యవైశ్య ప్రముఖులు కట్టమూరి శ్రీనివాసరావు, గుండా రామ్మూర్తి, నాళం బాబు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భాషా ప్రయోక్త రాష్ట్రం కోసం పొట్టి శ్రీరాములు ప్రాణత్యాగం చేసి ఆంధ్రుల చిరకాల స్వప్నమైన ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన ఆ త్యాగధనుడి పోరాట స్ఫూర్తి చిరస్మరణీయమన్నారు. మహాత్మా గాంధీ బోధించిన సత్యం, అహింస, హరిజనోద్ధరణ వంటి ఆశయాల కొరకు జీవితాంతం కృషి చేసిన ఆ మహనీయుడిని స్మరించుకోవడం బాధ్యత అన్నారు. పొట్టి శ్రీరాములు ఉప్పు సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని జైలు శిక్ష అనుభవించిన గొప్ప దేశభక్తుడు అన్నారు. రాష్ట్ర సాధన కొరకు ప్రాణాలర్పించిన పొట్టి శ్రీరాములు పోరాటపటిమ స్ఫూర్తిదాయకం అన్నారు. దీక్షాపరుడు, పీడిత ప్రజల పక్షపాతి, సమాజ సేవకుడు, నికార్సయిన గాంధేయవాది అన్నింటికీ మించి గొప్ప దేశభక్తుడైన అమరజీవి జీవితం నేటి తరానికి గొప్ప ఆదర్శం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమరజీవికి ప్రాధాన్యత ఇస్తూ జీవో నెంబర్ 99 ద్వారా పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినంగా ఉత్తర్వులు జారీ చేయడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఆకుల నరసింహారావు, ఏచూరి సాంబ, కందే బ్రదర్స్, రామకృష్ణ గురుకులం విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్నాడు ప్రగతియే మా అభిమతం : మాచర్ల, గురజాల ఎమ్మెల్యేలు బ్రహ్మారెడ్డి, శ్రీనివాసరావు

- మంచికల్లు గ్రామదేవత పోలేరమ్మకు ఎమ్మెల్యేల పూజలు



రెంటచింతల, మండల రిపోర్టర్- శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : వెనుకబడిన పల్నాడు ప్రాంత ప్రగతియే తమ అభిమతమని మాచర్ల, గురజాల నియోజకవర్గ ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మారెడ్డి, ఎరపతినేని శ్రీనివాసరావులు స్పష్టం చేశారు. ఆదివారం ఎమ్మెల్యేలు ఇరువురూ మండలంలోని మంచికల్లు గ్రామ తిరుణాల వేడుకలో పాల్గొని గ్రామదేవత పోలేరమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం వారు ఎమ్మెల్యే శ్రీనివాసరావు తండ్రి ఎరపతినేని లక్ష్మయ్య విగ్రహావిష్కరణలో పాల్గొని మాట్లాడారు. నాడు



దివంగత లక్ష్మయ్య దశబందు కాలువ నిర్మాణ తోడ్పడుతోనే నేడు పల్నాటి సీమ రైతు ముంగిళ్ళు ధాన్యపు రాశులతో తలతూగుతూ వరి సిరులతో కుటుంబాలు కళకలళలాడుతున్నాయన్నారు. కక్షలు, కార్పణ్యాలు విడనాడి ప్రతి గ్రామం సుభిక్షంగా ఉండాలనేదే ఆయన ఆశయమని, ఆ ఆశయానికి అనుగుణంగా తాము వ్యవహరిస్తామన్నారు. గత ఐదేళ్ల అరాచక పాలనకు పలనాటి సీమ ఎంతో అభివృద్ధిని కోల్పోయిందని వారు పేర్కొంటూ పల్నాటి ప్రగతియే తమ ధ్యేయమని స్పష్టం చేశారు. గ్రామ వేడుకకు విచ్చేసిన ఎమ్మెల్యేలకు మంగళ వాయిద్యాలతో ప్రజలు స్వాగతం పలికారు. అనంతరం గ్రామ వీధులలో సినిమాను ఉత్సవాన్ని తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు విశేషంగా తరలి వచ్చారు. ఎమ్మెల్యేల వెంట పోలేరమ్మ ఆలయానికి వచ్చి పూజా కార్యక్రమాల్లో టీడీపీ మండల అధ్యక్షుడు అబ్బిరెడ్డి, సుమంత్ రెడ్డి, బోడపాటి రామకృష్ణ, మూలి రాజారెడ్డి, పున్నారావు, చేరెడ్డి కృష్ణారెడ్డి తదితర టిడిపి నేతలతో పాటు పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## డాకా వారి వివాహ మహోత్సవంలో పాల్గొన్న దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): ఒంగోలు పట్టణం లో జరిగిన డాక చెంచు సుబ్బారెడ్డి, హరి ప్రియాదేవి గార్ల కుమార్తె డాకా నీలిమ వెడ్స్ అంజిరెడ్డిల వివాహ మహోత్సవంలో కనిగిరి వైసిపి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి యస్ పురం మండల నాయకులు పాలకొల్లు మల్లికార్జున రెడ్డి,సిద్దు వెంకటరెడ్డి,వెలిగండ్ల మండల నాయకులు పల్నాటి భాస్కర్ రెడ్డి, సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలు రెడ్డి, వాకమళ్ల రాజశేఖర్ రెడ్డి, సర్పంచ్ పాశం కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పారా మిలిటరీకి ఎంపికైన యువతను అభినందించిన ఎమ్మెల్యే బేబీనాయన..



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన శ్రీనివాస్- (శుభోదయం న్యూస్):బొబ్బిలి పట్టణానికి చెందిన సీనియర్ స్పోర్ట్స్ పర్సన్ శ్రీ రావు శ్రీనివాసరావు ఎన్నో ఏళ్లగా స్థానిక యువతకు మరియు చుట్టుపక్కల గ్రామాల యువతకు పరామిలటరీ సెలక్షన్స్ కొరకు ఉచితంగా ట్రైనింగ్ ఇస్తూ, కావలసిన మెళకువలను తెలియజేస్తూ వారి సహకారం అందిస్తున్నారు.. ఈ ఏడాదికి గాను, వారి వద్ద ట్రైనింగ్ పొందిన ఆరుగురు యువకులు(బొబ్బిలి పట్టణం, అంటిపేట,బర్లి) మరియు ఒక యువతి (జగ్గునాయుడుపేట) పరామిలిటరీకి ఎంపికయ్యారు .. వీరందరూ ఈరోజు బొబ్బిలి కోటలో ఎమ్మెల్యే ఆర్.వీ.ఎస్.కే.కే.రంగారావు (బేబీ నాయన) గారిని కలిశారు..దేశ సేవకై ముందడుగు వేస్తున్న యువతను ఎమ్మెల్యే బేబీ నాయన అభినందించారు..!!

## మద్యం దుకాణాల్లో తగ్గిన రేటు పట్టికను పెట్టడం జరిగింది. ఎక్ఛేంజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్,శ్రావణ్ కుమార్...



విజయనగరం, జిల్లా ప్రతినిధి, బొద్దాన, శ్రీనివాస్- (శుభోదయం న్యూస్):బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని బార్లు మరియు మద్యం దుకాణాలను ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సబ్ ఇన్స్పెక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్ మరియు సిబ్బంది ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది ఎక్కడ కూడా ధరలకంటే ఎక్కువగా మద్యం సీసాలు అమ్మడం




లేదు. ధరలకు మాత్రమే మద్యం అమ్ముతున్నారు. బ్రాందీ సీసాలకు సంబంధించిన క్వార్టర్ బాటిల్ ధర 220 నుంచి 190 రూపాయలకు తగ్గినది. అన్ని మద్యం దుకాణాల్లోనూ కొత్తగా తగ్గిన రేట్లును పెట్టడం జరిగింది దాని ప్రకారమే మద్యం దుకాణాలలో అమ్ముతున్నారు ప్రోహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ పీ. చిన్నం నాయుడు అన్నారు

## బడుగు బతుకులపై బల ప్రయోగమా...?

### తోపుడు బళ్ళు, చిరు వ్యాపారుల వల్ల దశాబ్దాలుగాలేని ఇబ్బంది ఇప్పుడొచ్చిందా...?



పార్వతీపురం మన్యం, జిల్లా ప్రతినిధి, బొద్దాన, శ్రీనివాస్, (శుభోదయం న్యూస్): బతుకు చూపించి బళ్ళు తొలగించండి జీవించే హక్కు లేకుండా చేయటం సమంజసమా...? ఒక్క ప్రాంతంలో తొలగిస్తే మిగతా ప్రాంతం మాట ఏమిటి...? చట్టం అందరికీ సమానంగా పనిచేయాలిగతంలో ఇక్కడ పనిచేసిన ఐపీఎస్ అధికారి ఆకే రవికృష్ణ శ్రమను గుర్తించాలి 18 రోజులుగా పనులు లేకపోతే ఆ కూలి కుటుంబాల మాటేమిటి ? పాలకులు, అధికారులు ప్రజా సంక్షేమాన్ని కోరుకోవాలి తోపుడు బళ్ళు, చిల్లర వర్తకుల సమస్యపై జిల్లా కలెక్టర్ చొరవ చూపాలి జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువుల పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలినాయుడులి

పార్వతీపురం:పార్వతీపురం పట్టణ మెయిన్ రోడ్డులో దశాబ్దాలుగా తోపుడు బళ్లుతో, వెదురు తట్టలతో చిల్లర వర్తకం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న బడుగు బతుకులపై పాలకులు, అధికారుల బల ప్రయోగం సరికాదని జాతీయ మానవ హక్కుల కమిటీ, ఉత్తరాంధ్ర చెరువులు పరిరక్షణ సమితి జిల్లా అధ్యక్షులు వంగల దాలి నాయుడు అన్నారు. ఆదివారం ఆయన పార్వతీపురంలో విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం పట్టణ మెయిన్ రోడ్డులో పట్టణం పుట్టినప్పటినుంచి కొంతమంది రోడ్డుమీద తోపుడుబళ్ల తో చిల్లర వ్యాపారాలు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారన్నారు. అటువంటి వారిపై ఇటీవల పాలకులు, అధికారులు తమ అధికార పెత్తనాన్ని చూపించి వారి తోపుడుబళ్లను తొలగించి వారి పొట్టపై కొట్టారన్నారు. గత 18 రోజులుగా వ్యాపారాలు లేక వారు ఇబ్బందులు పడుతున్నారన్నారు. దాని ప్రభావం వారి కుటుంబాలపై పడుతుందన్నారు. ప్రతి కుటుంబంలో భార్య పిల్లలు ఉంటారని, వారి చదువు సంధ్యల తో పాటు, ఆరోగ్య అవసరాలుంటాయన్నారు. దినసరి ఆదాయంతో బతికే వారికి గత 18 రోజులుగా ఆదాయం లేకపోతే వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. వారికి జీవించే హక్కు లేకుండా చేయటం అధికారులకు, పాలకులకు హక్కు లేదన్నారు. పాలకులు అధికారులు, ప్రజా సంక్షేమాన్ని చూడాలే తప్ప వారి బతుకులు నాశనం చేయరాదన్నారు. అభివృద్ధి అనే మాట ముసుగులో ఉన్న బతుకులను పాడు చేయటం ఎంతవరకు సమంజసం అన్నారు. జిల్లా ఏర్పడ్డాక అధికారులు చేసే అభివృద్ధి ప్రజలు చూస్తున్నారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రజలకు జరిగిన మేలు ఏంటోప్రజలందరికీ తెలుసన్నారు. చేతనైతే ప్రతిరోజు తాగునీరు ఇవ్వాలన్నారు. అంతేగాని బడుగు జీవుల బతుకులు పై కొట్టడం సరికాదన్నారు. ఒకవేళ పట్టణ మెయిన్ రోడ్డు ను సంస్కరించాలనుకుంటే, రోడ్డుపై బతుకుతున్న వారికి బతుకు చూపించి తర్వాత చర్యలు చేపట్టాలన్నారు. వచ్చే క్రిస్టమస్, సంక్రాంతి పండుగ రోజుల్లో వారి పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. గతంలో ఇక్కడ ఏఎస్పీగా పనిచేసిన ఐపీఎస్ అధికారి ఆకే రవి కృష్ణ తోపుడుబండ్లతో మెయిన్ రోడ్ లో వ్యాపారాలు చేసుకునేందుకు కొంతమందికి బతుకుతెరువు చూపించారన్నారు. అటువంటి బతుకుతెరువును ఇప్పుడు తొలగించడం సరికాదన్నారు. ఒకసారి అధికారి శ్రమను గుర్తించాలన్నారు. ఒకవేళ మెయిన్ రోడ్డులో ఆక్రమణలను చిత్తశుద్ధితో తొలగించాలనుకుంటే వివేకానంద కాలనీ మొదలుకొని బెలగాం గెడ్డవీధి వరకు రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణ తొలగించాలన్నారు. అంతేగాని కూరగాయల మార్కెట్ మొదలుకొని, సార్ కి వీధి వరకే తొలగించడం ఎంతవరకు సమంజసమన్నారు. సౌందర్య జంక్షన్, మోర్ జంక్షన్, ఆర్ టి సి కాంప్లెక్స్ జంక్షన్, బెలగాం కలెక్టరేట్ జంక్షన్, పాలకొండ రోడ్డు, ఓల్డ్ బస్టాండ్ తదితర ప్రాంతాలలో రద్దీ కనిపించలేదా...? అని ప్రశ్నించారు. ఆయా ప్రాంతాల్లో ఆక్రమణలు ఎందుకు తొలగించలేదన్నారు. బడుగు జీవులు పై చూపించే బల ప్రయోగం, పెద్ద వ్యాపారులపై చూపించగలరా...? అని ప్రశ్నించారు. తక్షణమే ఈ సమస్యపై జిల్లా కలెక్టర్ చొరవచూపాలని కోరారు. క్రిస్టమస్, సంక్రాంతి పండగ వ్యాపారాలు చేసుకునేలా వారికి అవకాశం కల్పించాలని కోరారు. అలాగే పాలకులు పార్వతీపురం పై అవగాహన పెంచుకోవాలన్నారు.

## ఘనంగా దివ్యాంగుల ఆశ్రమం మొదటి వార్షికోత్సవం



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం మరియు దివ్యాంగుల ఆశ్రమం మొదటి వార్షికోత్సవం సందర్భంగా గార్లపేట రోడ్డు లోనే శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వెనుక వైపు ఉన్నటువంటి శ్రీ సాయి కృష్ణ దివ్యాంగుల ఆశ్రమం ప్రాంగణంలో ఆదివారం వేడుకలను ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు దోసపా టి నరసయ్య వారి సతీమణి సంధ్య గార్లు మాట్లాడుతూ సామాజికంగా సమాజంలో దివ్యాంగులు అన్ని రంగాలలో సమాన హక్కులు కలిగి



ఉన్నారని అంగవైకల్యం శరీరానికే కానీ మనసుకు కాదని సమాజంలో సకలాంగులతో సమానమైనటువంటి వారు దివ్యాంగులు కూడా అని కొనియాడారు. అలాగే దివ్యాంగుల చట్టం 2016 గురించి వివరించారు. అలాగే ఎంఈఓ గారు మాట్లాడుతూ దివ్యాంగులు ఉన్నతమైన శక్తి కలిగినటువంటి వారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రామిరెడ్డి గారు అలాగే జిల్లా బ్లైండ్ అసోసియేషన్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి గారు రామకృష్ణ అడ్వకేట్ శివరామకృష్ణ రెడ్డిగారు, ఆరు మండలాల దివ్యాంగుల అధ్యక్షులు, కార్యదర్శిలు పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## డాక్టర్ ఉగ్రను మర్యాదపూర్వకంగా కలిసిన తిరగలదిన్నె టిడిపి నాయకులు



ప్రకాశం జిల్లా బ్యూరో - చంద్ర (శుభోదయం న్యూస్): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం తిరగల దిన్నె గ్రామ టిడిపి నాయకులు మల్లెబోయిన బ్రహ్మయ్య, మల్లెబోయిన గురుబ్రహ్మం, ఆవుల రవణమ్మ



పలువురు టిడిపి నాయకులతో కలిసి కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మల్లెబోయిన బ్రహ్మయ్య మాట్లాడుతూ తిరగలదిన్నె గ్రామాభివృద్ధికి సహకరించాలని డాక్టర్ ఉగ్ర ను కోరినట్లు తెలిపారు. డాక్టర్ ఉగ్ర మాట్లాడుతూ కనిగిరి నియోజకవర్గం కు సంబంధించిన విద్య ,వైద్యం, రోడ్లు, విద్యుత్తు వంటి మౌలిక వసతులు కల్పించి అభివృద్ధిలో పోటీపడి పనిచేస్తానని ఆయన హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు తిరగలిదిన్నె గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## రాజాంలోని తూర్పు కాపు ఆత్మీయ కలయిక కార్యక్రమంలో పాల్గొన్న..... మంత్రివర్యులు కొండపల్లి, ఎంపీ కలిశెట్టి.




విజయనగరం పార్లమెంట్ రాజాం నియోజకవర్గం కంచరాం, (శుభోదయం న్యూస్): విజయనగరం జిల్లా రాజాం నియోజకవర్గం కంచరాం గ్రామంలో ఈరోజు జరిగిన తూర్పు కాపు ఆత్మీయ కలయిక కార్యక్రమంలో గౌరవ మంత్రివర్యులు శ్రీ కొండపల్లి శ్రీనివాస్ తో కలిసి పాల్గొన్న విజయనగరం పార్లమెంట్ సభ్యులు శ్రీ కలిశెట్టి అప్పలనాయుడు.ఈ సందర్భంగా జిల్లా కాపు నేతలు మంత్రి శ్రీనివాస్ గారిని మరియు ఎంపీ అప్పలనాయుడుని మరియు %ాఖణూ% చైర్మన్ శ్రీ రవి కూమార్ గారిని ఘనంగా సన్మానించారు. తూర్పు



కాపు సామాజిక వర్గం సంక్షేమానికి అంతా సమష్టిగా కృషి చేయాలని పలువురు నేతలు అభిప్రాయపడ్డారు. జిల్లా నలుమూలల నుంచి కాపు సామాజిక వర్గానికి చెందిన ప్రముఖులు, వివిధ స్థాయిల్లో ఉన్న వ్యక్తులు పాల్గొని సందడిగా గడిపారు. ఈ సమావేశంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన, సామాజిక వర్గ అభ్యున్నతితో పాటు ఇతర అంశాల గురించి చర్చించడం జరిగింది.

## కాకర్ల ను మర్యాదపూర్వకంగా కలిసిన కావేరి రసూల్




ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు సమీపంలో టిడిపి పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రారంభించిన పువ్వాడి రాధాకృష్ణ కోల్డ్ స్టోరేజ్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన పామూరు మండల టిడిపి ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ కావేరి రసూల్. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## భగవాన్ కాశీనాయన ఆశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేసిన ఉగ్ర



కనిగిరి రిపోర్టర్ జి. ప్రసాదరావు (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణంలోని కొత్తపేట 16వ వార్డులో కొలువైయున్న శ్రీ భగవాన్ కాశీనాయన 29వ ఆరాధన మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా కాశీనాయన ఆశ్రమంలో ఉంటున్న సాధువులకు వృద్ధులకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కుఉగ్ర నరసింహారెడ్డి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోవున్న కాసినాయన ఆశ్రమాలలో నిత్య అన్నదానం అన్నదానం జరుగుతుందని, ఈవిషయం ప్రత్యేకంగా చెప్పుకోవచ్చని ఆయన అన్నారు.

## దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ నిర్మించి ఇస్తాను కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి



(శుభోదయం న్యూస్) : దివ్యాంగులకు కమ్యూనిటీ హాల్ ఒకటి నిర్మించి ఇస్తానని కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకట క్రిష్ణారెడ్డి తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న వారోత్సవాల్లో ఆదివారం ఆయన పాల్గొన్నారు. దివ్యాంగుల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దివ్యాంగులందరికీ ఇంటి స్థలం, పెన్షన్ అందేలా చూస్తామని తెలిపారు. విడతల వారీగా కాలనీలోని ప్రతి రోడ్డును సిసి రోడ్లుగా మారుస్తామని, కరెంటు సరఫరాను మెరుగుపరుస్తామని తెలిపారు. దివ్యాంగులందరికీ వారు నివసించే గ్రామాల్లోనే ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల నాయకుడు మండవ వెంకట్రావు, కావలి ఒకటవ పట్టణ ఎస్సై సుమన్, తెలుగుదేశం నాయకులు శివ, దివ్యాంగుల నాయకులు మహబూబ్ బాషా, మాలకొండయ్య, సుబ్రహ్మణ్యం, కోడూరు సోమయ్య, ఆదోని రమణయ్య, శెట్టిపల్లి రామయ్య, మాధవరావు, తల్లిబోయిన శ్రీనివాసులు, శంకర్ రాజు, మరియమ్మ, కొండూరు పోలమ్మ భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య నాయకుల ఆద్వర్యంలో ఘనంగా శ్రీపొట్టిశ్రీరాములు ఆత్మర్పణందినం...



కావలి (శుభోదయం న్యూస్) : అమరజీవి శ్రీపొట్టిశ్రీరాములు ఆత్మార్పణదినోత్సవంసందర్భంగా ఆదివారంపట్టణంలోని శ్రీపొట్టిశ్రీరాములువిగ్రహంవద్ద ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడుతటవర్తిరమేష్ ఆధ్వర్యంలోశ్రీరాములుకుఘననివాళులర్పించారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానికఎమ్మెల్యే దగ్గుమాటివెంకటకృష్ణారెడ్డి, కూటమినాయకులతోకలిసి హాజరయ్యారు. ఎమ్మెల్యే దగు మాటివెంకటకృష్ణారెడ్డి, కూటమి నాయకులకు కావలిఆర్యవైశ్య సంఘఅధ్యక్షుడురమేష్,సంఘం సభ్యులుఘనంగా స్వాగతంపలికారు. శ్రీపొట్టి శ్రీరాములు విగ్రహానికికూటమి నాయకులతోకలిసిఎమ్మెల్యే పూలమాలలువేసినివాళులు



అర్పించారు.ఈసందర్భంగా ఆర్యవైశ్యఅధ్యక్షులురమేష్ ఆధ్వర్యంలోవెయ్యిమందికిపైగా ఏర్పాటుచేసిన అన్నసంతర్పణ కార్యక్రమాన్నిఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ప్రభుత్వంఅధికారికంగా ఏర్పాటుచేసినసభలఎమ్మెల్యే మాట్లాడారు. ఆంధ్రరాష్టం అవతరణకు అమరిజీవిశ్రీపొట్టి శ్రీరాములుచేసిన త్యాగాలనుగుర్తించి రాష్ట్ర ముఖ్యమంత్రినారాచంద్రబాబు నాయుడుఆయనవర్ధంతిని ఆత్మార్పణదినంగానామకరణం చేసి ఆదివారంరాష్ట్రవ్యాప్తంగా ఆత్మార్పణదినంగాకార్యక్రమాలు జరుపుకునేలాచర్యలుచేపట్టడం జరిగిందన్నారు. అనంతరం పారిశుద్ధ్యకార్మికులకు తటవర్తి రమేష్ చీరలనుపంపిణీచేశారు.తదనంతరం "వాసవిసెవన్ లయన్స్" సభ్యులు, తటవర్తి రమేష్ తోకలిసి శ్రీపొట్టి శ్రీరాములువిగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

## నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

### నూతన క్యాలెండరును ఆవిష్కరించిన జనసేన పార్టీనేత అధికారి కృష్ణ



సిద్ధవటం మండల విలేకరి జాకీర్ హుస్సేన్ (శుభోదయం న్యూస్): ఓం శాంతి బ్రహ్మకుమారి 2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ప్రారంభోత్సవం ఆదివారం మండలంలోని మాధవరం-1 గ్రామంలో చేపట్టారు.ఈ క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్యఅతిథిగా ఉమ్మడి కడప జిల్లా జనసేన పార్టీ నేత అతికారి కృష్ణ హాజరై క్యాలెండర్ ఆవిష్కరించారు.అనంతరం హ్యాపీ కిడ్స్ పాఠశాల సమీపంలో ఉన్న సెలూన్,షాపును



ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మారుతున్న కాలానికి అనుగుణంగా పట్టణాలు నగరాలకు దీటుగా గ్రామంలో సెలూన్ షాపు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు.పొట్టి శ్రీరాములు 72వ వర్ధంతి సందర్భంగా త్యాగమూర్తుల,ఆశయాన్ని మనమందరం ఆదర్శంగా తీసుకొని,ఐకమత్యంగా కూటమి ప్రభుత్వంలో పట్టణాలు,గ్రామాలు అభివృద్ధి చెందే విధంగా కృషి చేస్తామన్నారు.గత వైసిపి ప్రభుత్వంలో రాష్ట్రాన్ని అంధకారంలో పెట్టి అభివృద్ధి చేయలేదన్నారు.ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక పొట్టి శ్రీరాములు ఆశయాలకు అనుగుణంగా ఏపీ అభివృద్ధి ముందుకు సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు,జనసేన పార్టీ శ్రీ చంద్ర, గంజి సుబ్బరాయుడు, ఆరిఫ్ కరీముల్లా,గౌస్ భాష, పుత్త రామచంద్రయ్య జాఫర్,శ్రీనాథ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల ఫోరం

### జిల్లా ప్రధాన కార్యదర్శిగా బత్తిని రవీందర్ నియామకం



వలిగొండ, మండల రిపోర్టర్ వెంకట్ రెడ్డి (శుభోదయం న్యూస్): తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఈ నెల 13 న తెలంగాణ రాష్ట్ర సాధన కోసం నిర్వహించిన మలిదశ ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేసిన ఉద్యమకారుడు బత్తిని రవీందర్ ను జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది.ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం గాదె ఇన్నయ్యతో టిఆర్ఎస్ పుట్టకముందే తెలంగాణ ఉద్యమంలో నడిచిన రవీందర్ ఎంపిక పట్ల తెలంగాణ ఉద్యమకారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు.తెలంగాణ జనసభ ఏర్పాటుతో వివక్షకు గురవుతున్న తెలంగాణ ప్రజలకు నీళ్లు నిధులు నియామకాలు అందాలని అందుకోసం ప్రత్యేక రాష్ట్ర సాధన అత్యవసరమని భావించి తెలంగాణ జనసభలో బత్తిని రవీందర్ క్రియాశీలకంగా పని చేశారు. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత కొద్ది మంది అమరవీరులను గుర్తించి, అత్యధిక మంది అమరవీరులను గుర్తించకుండా, అమరుల కుటుంబాలను, ఉద్యమకారులను కూడా నిర్లక్ష్యం చేసిన పరిస్థితి మన రాష్ట్రంలో ఉన్నది.ఈ పరిస్థితిని అధిగమించడం, ఉద్యమకారుల జీవితాలకు ఒక స్ఫూర్తి, రక్షణను కోరి గత ఆరు సంవత్సరాలుగా డాక్టర్ చీమ శ్రీనివాస్ నాయకత్వాన అలుపెరగకుండా నిరంతరం, ఉద్యమకారుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం మొదలై, విస్తృతమై, తీవ్ర రూపం దాల్చుతున్న పరిస్థితి ఉన్నది.ప్రధానంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ముందుకు తీసుకొచ్చిన అంశాలు ఉద్యమకారులను గుర్తించేందుకు ప్రభుత్వం ఉన్నత స్థాయి కమిటీ వేసి గుర్తింపు కార్డులుఇవ్వాలని, తెలంగాణ ప్రభుత్వమే స్వయంగా ప్రకటించిన 250 గజాల స్థలం, 25 వేల రూపాయల పెన్షన్ ఉద్యమకారులకు ఇవ్వాలని,ఉద్యమకారులకు ఇందిరమ్మ ఇళ్లలో పది శాతం కేటాయించాలని, ఉద్యమకారుల రక్షణ బోర్డు ఏర్పాటు చేయాలని ఉద్యమ కళాకారులకు 1000 ఉద్యోగాలు ఇవ్వాలని ఉద్యమ కళాకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, ప్రజా పాలనలో భాగంగా ప్రభుత్వం ప్రకటించిన హామీని తక్షణమే నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకొని ఉద్యమకారులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన బత్తిని రవీందర్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో, ఉద్యమకారుల హక్కుల రక్షణ కోసం పోరాడేందుకు, తన బలగంలో చేర్చుకొని నాకు ఈ అవకాశం ఇచ్చిన, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కమిటీకి, ప్రధానంగా రాష్ట్ర కమిటీ చైర్మన్ డాక్టర్ చీమ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## పటేల్ గూడా హరివిల్లు టౌన్షిప్

### కాలనీ ప్రజలతో సమావేశమైన ఈర్ల రాజు ముదిరాజ్




అమీన్పూర్ (శుభోదయం న్యూస్): అమీన్పూర్ మండలం పటేల్ గూడా గ్రామ పరిధిలో గల హరివిల్లు టౌన్షిప్ కాలనీ ప్రజలతో అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ సమావేశమై కాలనీ సమస్యల పైన చర్చించారు కాలనీలో గల ముఖ్యమైన సమస్యల గురించి కాలనీ ప్రజలతో తెలుసుకున్నారు వారు చెప్పిన ముఖ్యమైన సమస్య శ్రీ ఆంజనేయస్వామి టెంపుల్ కు వెళ్లే దారికొరకై అడిగారు మరియు




వర్షాకాలం అప్పుడు కురిసిన వర్షాల వల్ల రెండు చెరువులు అలుగు పారడంతో కాలనీ మునిగిపోయే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. వారి యొక్క సమస్యను మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు సహకారంతో పరిష్కరిస్తామని కాలనీ ప్రజలకు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో అమీన్పూర్ బిజెపి మండల ఉపాధ్యక్షులు పన్యాల శ్రీనివాస్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మండల సెక్రటరీ నిమ్మల శ్రీధర్ రెడ్డి, మండల యువమోర్చా అధ్యక్షులు ముత్యాల వెంకటేష్, యోవమెర్చ ప్రధాన కార్యదర్శి ఈర్ల లిఖిల్ ముదిరాజ్, బిజెపి సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్, ఈర్ల భాస్కర్ ముదిరాజ్, కాలనీ నాయకులు హనుమంత్ రెడ్డి,గంగుల విష్ణువర్ధన్ రెడ్డి, కోల రాజు, గంజల నారాయణ, ప్రశాంత్ రెడ్డి, రాకేష్ రెడ్డి, రావి మురళీకృష్ణ, రాయల నవీన్, బోనగిరి సత్యం, హరివిల్లు కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సంగారెడ్డి జిల్లా సమస్త గత ముఖ్య నాయకుల సమావేశం



పటాన్చెరు (శుభోదయం న్యూస్): సంగారెడ్డి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో సంఘటన సంస్థాగత అత్యవసర సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర సంస్థాగత ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ మరియు జిల్లా సభ్యత్వ



నమోదు ఇన్చార్జి బసవ లక్ష్మీ నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి దుద్యాల ప్రదీప్, జిల్లా ఎలక్షన్ ఇన్చార్జి శాంత కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆదెల్లి రవీందర్, డాక్టర్ సి అంజి రెడ్డి, జహీరాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు బీబీ పాటిల్, నారాయణఖేడ్ మాజీ శాసనసభ్యులు, విజయ్ పాల్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప, జిల్లా నాయకులు రాజేశ్వరరావు దేశ్పాండే,గారు ఉపాధ్యక్షులు వెంకట నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు అనంతరావు,కుల్కర్ణి,కౌలుకూరు రాజశేఖర్ రెడ్డి, మరియు జిల్లా ముఖ్య నాయకులు పదాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలి

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి

### సొంత నిధులతో మండల కేంద్రంలో నూతన విగ్రహం ఏర్పాటుకు భూమి పూజ





గుమ్మడిదల, (శుభోదయం న్యూస్): స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత ముందుకు సాగాలని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి పిలుపునిచ్చారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని జాతీయ రహదారి పక్కన ప్రాథమిక పాఠశాల ఎదురుగా సిజిఆర్ ట్రస్ట్ ద్వారా తన సొంత నిధులతో స్వామి వివేకానంద నూతన విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నామని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి తెలిపారు. ఆదివారం స్థానిక ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు గ్రామ ప్రజలు యువకుల సమక్షంలో విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచ దేశాలకు భారతదేశ గొప్పతనాన్ని స్ఫూర్తిని చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని కొనియాడారు. ఆయన స్ఫూర్తితో నేటితరం యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. తన ట్రస్టు ద్వారా సొంత నిధులతో విగ్రహాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి,గ్రామ దేవాలయ కమిటీ అధ్యక్షులు లక్ష్మారెడ్డి,మల్లారెడ్డి, నంద్యాల విష్ణువర్ధన్ రెడ్డి, రమణారెడ్డి,మొగులయ్య, మంద భాస్కర్ రెడ్డి, బాలకృష్ణారెడ్డి, సూర్యనారాయణ, సత్యనారాయణ,రవీందర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, జయపాల్ రెడ్డి,ఉదయ్ కుమార్ రామ్ రెడ్డి, వెంకట్రాంరెడ్డి,వాసుదేవరెడ్డి,ఆంజనేయులు యాదవ్, మహిపాల్ రెడ్డి,అయూబ్ బాలెడ్డి, మురళి,చంద్రారెడ్డి,అరవింద్ రెడ్డి,తుడుం రవి బాబు యాదవ్,నవీన్ సాగర్, మేకల రవీందర్, కంది రాము, శ్రీకాంత్ గౌడ్,యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శిరిడి సాయిబాబా మందిరంలో శ్రీ దత్త సాయి జయంతోత్సవాలు

### స్థానిక కార్పొరేటర్ కన్నూరి సతీష్ కుమార్ పర్యవేక్షణలో



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి,(శుభోదయం న్యూస్) రామగుండం రైల్వేస్టేషన్ ఏరియా శ్రీ షిర్డి సాయిబాబా మందిరంలో శ్రీ దత్తసాయి జయంతొత్సవ సందర్భంగా మహా క్షీరాభిషేకం , పుష్పాభిషేకం ఘనంగా నిర్వహించడం జరిగింది. స్థానిక కార్పోరేటర్, మందిర చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్ పర్యవేక్షణ లొ జరిగిన ఈ మహొత్సవం ను గౌరవ పండితులు శ్రీ రాంపెల్లి మురళీధర శర్మగారు వేద మంత్రోచ్ఛరణలతొ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మందిర చైర్మన్ కన్నూరి సతీష్ కుమార్ మాట్లాడుతు " శ్రీ షిరిడి సాయిబాబా మందిరంలొ గత రెండు దశాబ్దాలకు పైగా శ్రీ దత్తత్రేయ జయంతొత్సవంను భక్తుల సహకారంతొ ఘనంగా జరుపుతున్నామని, సాయినాథుడు శ్రీ దత్తత్రేయుడి ప్రతిరూపమని బాబా పారాయణం చెపుతుందని, షిర్డిలొ జరిపిన మాదిరి మన సాయిమందిరంలొ శ్రీ దత్తసాయి జయంతిగా జరుపుతున్నామని, భక్తులందరూ కూడ మూల విరాట్ కు అభిషేకం చేసె అవకాశం కల్పించడం జరుగుతుందని, ప్రతి నెల చివరి గురు వారంలొ అన్నదానం నిర్వహిస్తామని, భక్తులే యజమానులుగా, యజమానులె సేవకులుగా, సేవకులె భక్తులు గా శ్రీ సాయి మందిరం లొ నిత్యం దూప దీప నైవెద్యాలతొ, విశేష పూజలతొ, ఆధ్యాత్మిక చింతనతొ ముందుకు సాగుతున్నామని, పెద్ద ఎత్తున భక్తులు హాజరై ఈ కార్యక్రమంను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలని " అన్నారు. ఈ కార్యక్రమంలొ గౌరవ పండిత పూజరైన శ్రీ రాంపెల్లి మురళీధర శర్మ గారిని ఘనంగా సన్మానించారు. అలాగే మందిర పూజారి శ్రీ రాంపెల్లి శ్రీనివాస్ శర్మ గారిని కూడ సన్మానించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలొ మందిర కార్యదర్శి కలవేని మల్లేశం, మడక లింగమూర్తి, కోరబోయిన సాంబయ్య, డి.శ్రీలత, ఎ.శోభరాణి, పూజ, ఐశ్వర్య తదితరులు పాల్గొన్నారు.



## గోదావరిఖనిలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జనరల్ బాడీ సమావేశం



గోదావరిఖని టౌన్ రిపోర్టర్-సురేష్,(శుభోదయం న్యూస్ ): విప్లవ సంస్థ ఐక్యతతోనే నూతన ప్రజా స్వామి కవిప్లవంసాధ్యమవుతుంది. సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఈరోజు గోదావరిఖని లోని స్నేహ సాహితీ గ్రంథాలయంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పెద్దపెల్లి మంచిర్యాల జిల్లాల జనరల్ బాడీ సమావేశం జరిగింది ఈ సమావేశానికి సిపిఐ ఎంఎల్ న్యూడెమో కృషి పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఈదునూరి రామకృష్ణ. మరియు మేకల రామన్న అధ్యక్షత వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు. కామ్రేడ్ కే.గోవర్ధన్, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి



ఎం శ్రీనివాస్,లు పాల్గొని మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక ప్రజా వ్యతిరేక విధా నాలు అవలంబిస్తుందని వాటికి వ్యతిరేకంగా పోరాడలసిన న అవసరం ఉందని వారన్నారు అట్లాగే కేంద్ర ప్రభుత్వం సింగరేణి ప్రైవేటీకరణ చేయ చూస్తుందని స్తుందని. దానికి వ్యతిరేకంగా పోరాడాల్సిన అవసరం ఉందని వారు అన్నారు. భారతదేశంలో విప్లవకార్ల ఐక్యత కోరుకునే సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పార్టీ అని ఈ సందర్భంగా మేము తెలియజేస్తున్నాం . 2013 లో విప్లవ రాజకీయ సైద్ధాంతిక రాజకీయ విభేదాల వలన పార్టీ రెండుగాచీలిపోయిందని. దానివలన ఈ దేశ ప్రజలకు చాలా నష్టం జరిగిందని దాని వెలుగులోనే సమీక్షించుకొని రెండు న్యూడెమేక్రాసి పార్టీలు ఏకం కావాలని నిర్ణయించాయని ఆ వెలుగులోనే రెండు పార్టీలు కలవబోతున్నాయనివారన్నారు. ఇక్కడున్నటువంటి విప్లవకారులందరూ ఐక్యమై ఈరోజు పేద ప్రజల శ్రామికుల విముక్తి కోసం పాటుపడాలని దాని అనుబంధ సంస్థలు మొత్తం ఈ తెలంగాణలో ఆంధ్రప్రదేశ్లో ప్రతి ఒక్క విప్లవ సంస్థలు ఏకం కావాలని,విప్లవ పార్టీలఐక్యతతోనే నూతన ప్రజాస్వామ్య విప్లవం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఐ రాజేశం ఈసంపల్లి రాజేందర్. గుండేటి మల్లేష్, పుట్టపాక స్వామి, చింతల శేఖర్, ప్రసాద్, దేవయ్య, పద్మ, సంపత్ తో పాటు 100 మంది సభ్యులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీ లో స్పెషల్ నేషనల్ కార్మిక రత్న అవార్డు అందుకున్న ఐరేని ఉదయ్ కుమార్



గోదావరిఖని టౌన్ రిపోర్టర్- సురేష్,(శుభోదయం న్యూస్)ఆదివారం రోజున ఢిల్లీలో సింగరేణి డ్రైవర్స్ ఈ పీ ఆపరేటర్స్ అండ్ యూజీ ఆల్ ట్రేడ్ వర్కర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీఐరేని ఉదయ్ కుమార్ స్పెషల్ నేషనల్ కార్మిక రత్న అవార్డు బహుజన సహిత అకాడమీ అధ్యక్షుడు నల్ల రాధాకృష్ణ గారి చేతుల మీదుగా అందుకోవడం జరిగింది.

## పెద్దపెల్లి జిల్లాలో పకడ్బందీగా గ్రూపు-2 పరీక్షలు అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ



రామగుండం మండలం రిపోర్టర్-తిరుపతి, (శుభోదయం న్యూస్ ): పెద్దపెల్లి జిల్లాలో గ్రూప్-2 పరీక్షలు పకడ్బందీగా జరుగుతున్నాయని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణశ్రీ తెలిపారు. ఆదివారం పెద్దపెల్లి జిల్లాలోని 18 పరీక్ష కేంద్రాల్లో జరిగిన గ్రూప్-2 పరీక్షలో 9018 మంది అభ్యర్థులకు గాను ఉదయం సెషన్ కి 4410 మంది హాజరు కాగా,4608 మంది అభ్యర్థులు హాజరు కాలేదని అన్నారు. మధ్యాహ్నం పరీక్షకు 4450 మంది అభ్యర్థులు హాజరుగాక 4568 మంది అభ్యర్థులు హాజరు కాలేదని తెలిపారు.

## సర్దార్ చిత్రాన్ని చిత్రించిన రామకోటి రామరాజు ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ సేవలు మరువలేనివి






(శుభోదయం న్యూస్ ):అఖండ భారత రూపకర్త, ఉక్కు మనిషిగా పేరు గాంచిన సర్దార్ వల్లభాయ్ పటేల్ గారి వర్ధంతి సందర్భంగా సబ్బుబిళ్ళ మీద సర్దార్ చిత్రాన్ని అద్భుతంగా చిత్రించి ఘన నివాళులు అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, భక్తిరత్న, కళారత్న, సేవారత్న అవార్డు గ్రహీత రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశపు మొదటి భారత ఉప ప్రధాన మంత్రి, దేశాన్ని ముక్కలు కాకుండ నిజాం నుండి విముక్తి కల్పించిన మహనీయుడు సర్దార్ వల్లభాయ్ పటేల్ అని అయన సేవలను కొనియాడారు.

## పువ్వాడి రాధాకృష్ణ కోల్డ్ స్టోరేజ్ ని ప్రారంభించిన డాక్టర్ ముక్కు ఉగ్ర, కాకర్ల సురేష్



ప్రకాశం జిల్లా బ్యూరో- చంద్ర (శుభోదయం న్యూస్): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు సమీపంలో పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన పువ్వాడి రాధాకృష్ణ కోల్డ్ స్టోరేజ్ ను ప్రారంభించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఉదయగిరి



శాసనసభ్యులు కాకర్ల సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పువ్వాడి రాధాకృష్ణ కోల్డ్ స్టోరేజ్ ను రైతుల కు ఆమోదయోగ్యంగా ఉండాలని, ఈ ప్రాంత రైతులకు మంచి చేసేలా ఉండాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో గిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్,



వరికుంటపాడు జడ్పిటిసి రావెళ్ల నాగేంద్ర, పువ్వాడి వెంకటేశ్వర్లు, తెలుగు రైతు జిల్లా అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, పువ్వాడి రామారావు, బిల్డర్ పువ్వాడి వెంకటేశ్వర్లు, ఆకుపాటి వెంకటేష్, మెంటా నరసింహారావు, చంద్ర మధుసూదన్ రావు, చంద్ర వెంకయ్య నాయుడు, ముజ్జే లక్ష్మీనారాయణ, దేవరపుమాల్యాద్రి, వరికుంటపాడు వైస్ ఎంపీపీ దేవన బోయిన మధు, ఆరెకొండ వెంకటరత్నం, పందిటి హారీష్, సోమిశెట్టి లక్ష్మీనారాయణ, సోమిశెట్టి శ్రీనివాసులు పలువురు ఉదయగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు, కనిగిరి నియోజకవర్గం టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి నేను చాలా కృషి చేశా డి వడ్డీపల్లి గ్రామ మాజీ సర్పంచ్ వెలికంటి చెంచయ్య



దక్కిలి, మండలం రిపోర్టర్ - వీసీ సుబ్బారాయుడు (శుభోదయం న్యూస్): తమ గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేశానని దక్కిలి మండలం డి వడ్డీపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ చెంచయ్య అన్నారు. కొంతమంది మీరు గ్రామానికి ఏం చేశారని విమర్శిస్తున్నారని ఆ విమర్శలు వింటుంటే చాలా బాధ వేస్తుందని ఆయన అన్నారు. 'గ్రామానికి నేను ఏమేమి చేశాను చెప్తాను అని అన్నారు. 1981 గ్రామ సర్పంచ్ అయినప్పుడు అంధకారములో ఉన్న గ్రామాన్ని మొట్టమొదటిసారిగా కరెంటు తీసుకువచ్చానని, రోడ్డె లేని గ్రామానికి మెటల్ రోడ్డు తీసుకొచ్చానని తర్వాత గ్రామంలో పూరి గుడిసెలో ఉన్న స్కూలు పక్క బిల్డింగ్ కట్టించానని, 212 కుటుంబాలకు ఒక్క రూపాయి ఖర్చు లేకుండా 250 ఎకరాలు వ్యవసాయ భూమిని పంపిణీ చేసాము అని అన్నారు. తర్వాత ఇంద్రమ్మ ఇల్లు 250 పైగానే గ్రామంలో ప్రజలకి పేదవారికి ఇచ్చామని ఐదో తరగతి తర్వాత మండల స్థాయిలో చదివించుకోలేక స్కూల్ మానేస్తున్న పిల్లలను చూసి చాలా బాధ వేసిందని తెలిపారు. మన ఊర్లో హైస్కూల్ ఉంటే బాగుంటుందని రెండు నెలలు హైదరాబాదులో ఉండి అధికారులతో మాట్లాడి డి వడ్డిపల్లి గ్రామానికి హై స్కూల్ తీసుకొచ్చానని వెంకటగిరి రాపూర్ స్టేట్ హైవే నుంచి మాధవయ్య పాలెం మీదగా డీ వడ్డిపల్లి వరకు పక్క తారు రోడ్డు సుమారు రెండు కోట్ల 35 లక్షలు రోడ్డు వేపించానని అన్నారు. 2006-2011 మధ్యలో దక్కిలి మండల ప్రెసిడెంట్ గా ఉన్నప్పుడు మండలంలో పలు గ్రామాలకు మరెన్నో సేవలు చేశానని ఇన్ని పనులు కూడా మాజీ ముఖ్యమంత్రి వర్యులు నేదురుమల్లి జనార్ధన్ రెడ్డి మరియు ఆయన సతీమణి నేదురుమల్లి రాజ్యలక్ష్మి, మాజీ మంత్రివర్యులు వీళ్ళ సహకారంతో డి వడ్డీపల్లి గ్రామానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేశానని తెలిపారు. ఈరోజు నన్ను విమర్శించే అర్హత ఎవరికి లేదని ఆయన అన్నారు.

## కర్కపెంటయ్యకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన తూము మనోజ్




తెలంగాణ స్టేట్ బ్యూరో, దొమ్మాటి శివకుమార్, ( శుభోదయం న్యూస్): కూకట్పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, పీజేఆర్ గారి ప్రియ శిష్యుడు కర్క పెంటయ్య గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మూసాపేట్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తూము మనోజ్ కుమార్ గారి ఆధ్వర్యంలో కర్కపెంటయ్య గారి నివాసానికి వెళ్లి శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం వారితో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమం లో టీపీసీసీ లేబర్ సెల్ గ్రేటర్ హైదరాబాద్ కార్యదర్శి కర్క నాగరాజ్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ వారి మిత్ర బృందం పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఘనంగా నిర్వహించిన ఆర్యవైశ్య నాయకులు

ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం పోరాడిన పొట్టి శ్రీరాములు ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి రిపోర్టర్ జి . ప్రసాదరావు (శుభోదయం న్యూస్): అమరజీ పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆర్యవైశ్యులు ఘనంగా నిర్వహించారు. రామాలయం వీధిలో ఉన్న అమరజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూలమాలలు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక రాష్ట్ర సాధనకై ఆమరణ నిరాహార దీక్ష చేసి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓలేటి చిన్న, వి.చిరంజీవి, చెక్కా వరప్రసాద్, కొప్పరపు సత్యాలు, కోట రాజా, వెంగళరావు గుప్తా, మరియు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కన్నేటి వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్న ఇంచార్జి దద్దాల



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ (శుభోదయం న్యూస్): కనిగిరి పట్టణం పరిధిలోని కొత్తూరులో కన్నెటి రమణారెడ్డి ధనలక్ష్మి గార్ల కుమారుడు విజయ భాస్కర్ రెడ్డి వెడ్స్ దివ్య రెడ్డి ల కళ్యాణ మహోత్సవంలో కనిగిరి వైసిపి ఇన్చార్జ్ నారాయణ యాదవ్ పాల్గోని నూతన వధువు ను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మడతల కస్తూరి రెడ్డి హెచ్ఎంపాడు మండల పార్టీ అధ్యక్షులు యక్కంటి శ్రీనివాసులురెడ్డి, హనుమంతునిపాడు మండలం సీనియర్ నాయకులు ఆదినారాయణ రెడ్డి, ఏడవ వార్డు కౌన్సిలర్ తమ్మినేని సుజాత శ్రీరామ్ రెడ్డి, కర్నాటి సుబ్బారెడ్డి, భవనం కృష్ణారెడ్డి, వాకమల్లు రాజశేఖర్ రెడ్డి,అచ్చాల శ్రీనివాసరెడ్డి సుబ్బారెడ్డి మడతల శేఖర్ రెడ్డి యాల కృష్ణారెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు పరిరక్షణ జిల్లా ఉపాధ్యక్షులుగా కోటేగంటి నబి రసూల్ ఏక గ్రవం





అనంతపురం జిల్లా, (శుభోదయం న్యూస్): అనంతపురం పట్టణంలోని విద్యుత్ నగర్ లో సమాచారం హక్కు పరిరక్షణ సంఘం కార్యాలయం లో అనంతపురం జిల్లా అధ్యక్షుడు హొన్నూరుప్ప గౌరవ అధ్యక్షులు నబి రసూల్ ఆధ్వర్యంలో సమాచార హక్కు పర్య రిరక్షణ సంఘం నూతన కమిటీ సమావేశం సమాచార హక్కు పరిరక్షణ సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా కోటేగంటి నబి రసూల్ ని ఏక గ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు హొన్నూరుప్ప గౌరవ అధ్యక్షులు నబి రసూల్ సెక్రెటరీ ట్రెజరర్ జాయింట్ సెక్రెటరీ కార్యదర్శులు షౌకత్ అలీ మనోజ్ కుమార్ రంగస్వామి దాదా పీర్ లక్ష్మీదేవి కార్యవర్గ సభ్యులు హుస్సేన్ పీరా హాజీవలి శివకుమార్ చంద్రశేఖర్ ప్రసాద్ పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి ఘనంగా నిర్వహించిన జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీంద్రారెడ్డి



కనిగిరి రిపోర్టర్ జి.ప్రసాద్ రావు (శుభోదయం న్యూస్): ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం నిరాహార దీక్ష చేసిన అమరు జీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి ఘనంగా నిర్వహించారు. సందర్భంగా ముల్లంగి రవీంద్రారెడ్డి,మాజీ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కుప్పం ప్రసాద్ గారు నిర్వహించిన ఈ కార్యక్రమంలో భాగంగా అమరజీవి పొట్టి శ్రీరాములు గారికి పూలమాల వేసి నివాళి అర్పించిన జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీంద్రారెడ్డి మరియు బొట్ల సుబ్బారావు గారు లాయర్ మల్లికార్జున గారు కార్పొరేటర్ ఇమ్రాన్ ఖాన్ గారు తదితర వైసిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొని పొట్టి శ్రీరాములు గారికి నివాళులు అర్పించడం జరిగింది.

## కొములంచలో ముదిరాజ్ సంఘ భవనం ప్రారంభం



కామారెడ్డి జిల్లా మహమ్మద్ నగర్ మండలంలోని కొమలంచ గ్రామంలో ఆదివారం ముదిరాజ్ సంఘ సభ్యులు నూతన సంఘ భవనాన్ని కామారెడ్డి జిల్లా ముదిరాజ్ మహా సభ అధ్యక్షుడు బట్టు విఠల్ చేతుల మీదుగా ప్రారంబించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ముదిరాజ్ లను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ నాయకులు సత్యనారాయణ, తూర్పు రాజులు,వెల్లుట్ల సంతోష్,కాశినాథ్ ముదిరాజ్ కులస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ



కామారెడ్డి జిల్లా (శుభోదయం న్యూస్ ):- ఎల్లారెడ్డి మండలంలోని బిక్కనూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మ్యాతరి అమృత రావు వాళ్ల అమ్మగారు మ్యాతరి శివవ్వ అనారోగ్యంతో మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ ఆదివారం బిక్కనురు గ్రామానికి వెళ్ళి మ్యాతరి శివవ్వ పార్తివదేహానికి పూలమాలవేసి, వారి పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతున్ని వేడుకున్నారు.అమృత రావు కుటుంబానికి అధ్వర్య పడోద్దు ధైర్యంగా ఉండమని మనోధైర్యం కల్పించారు.ఆయనతోపాటు ఎల్లారెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింహులు, సొసైటీ డైరెక్టర్ చెన్నంగారి సుఖేందర్ రెడ్డి, భిక్కనూరు గ్రామ ఉపసర్పంచ్ గోనె శ్రీకాంత్, నెల్లి గోపాల్ తదితరులు పాల్గొన్నారు .

## దక్షిణ కొరియా అధ్యక్షులు యూన్ సుక్ యోల్ అభిశంసన
### అధ్యక్ష అధికారాలను స్వీకరించిన ప్రధాని



సియోల్ : దక్షిణ కొరియా అధ్యక్షులు యూన్ సుక్ యోల్‌పై శనివారం ప్రతిపక్షాలు ప్రవేశపెట్టిన అభిశంసన తీర్మానం ఆమోదం పొందింది. జాతీయ అసెంబ్లీ ఈ తీర్మానాన్ని 204-85తో ఆమోదించింది. దీంతో యూన్ సుక్ యోల్ అధ్యక్ష అధికారాలు, విధులను తాత్కాలికంగా నిలిపివేశారు. ప్రధానమంత్రి హన్ డక్ సూ అధ్యక్ష అధికారాలను స్వీకరించారు. యూన్‌ను అధ్యక్షుడిగా తొలగించాలా.. లేదా అధికారాలను పునరుద్ధరించాలా అనే విషయాన్ని రాజ్యాంగ న్యాయస్థానం నిర్ధారించేందుకు 180 రోజుల గడువు ఉంటుంది. యూన్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే నూతన అధ్యక్షున్ని ఎన్నుకోవ దానికి 60 రోజుల్లో జాతీయ ఎన్నికలను నిర్వహించాల్సి ఉంటుంది. శనివారం తీర్మానం ఆమోదం పొందడంతో అభిశంసనకు గురైన మూడో దక్షిణ కొరియా అధ్యక్షుడిగా యూన్ నిలిచారు. 2004లో రో%ఎ% మూ హ్యున్, 2016లో పార్క్ గ్యున్ హై అభిశంసనకు గురయ్యారు. శనివారం యూన్‌పై అభిశంసన తీర్మానం ఆమోదం పొందగానే పార్లమెంట్ సమీపంలో వేలాదిమంది ప్రజలు ఆనందోత్సా హాలతో నినాదాలు చేశారు. బ్యానర్లు, ప్లకార్డులు ప్రదర్శించారు. 'మేం రాజ్యాంగ క్రమాన్ని పరిరక్షించాం' అని నినాదాలు చేశారు. అభిశంసన తీర్మానం ఆమోదం తరువాత యూన్ ఒక ప్రకటన విడుదల చేశారు. తన అధికారాన్ని ఎప్పటికీ వదులుకోనని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిని తన అధ్యక్ష పదవికి తాత్కాలిక విరామంగా పేర్కొన్నారు. ఈ నెల 3న సైనిక పాలన విధించడంతో యూన్‌పై దేశవ్యాప్తంగా విమర్శలు ప్రారంభమయ్యాయి.

## పొట్టి శ్రీరాములు వర్ధంతి.. వైఎస్ జగన్ నివాళి



తాడేపల్లి: నేడు పొట్టి శ్రీరాములు వర్ధంతి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి.. పొట్టి శ్రీరాములుకు నివాళులు అర్పించారు. తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి పొట్టి శ్రీరాములు అని అన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా వైఎస్ జగన్ నివాళులు అర్పించారు. వైఎస్ జగన్ ట్విట్టర్ వేదికగా..'ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అమరజీవి శ్రీ పొట్టిరాములుగారి వర్ధంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళులు' అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణాలు అర్పించి తెలుగు వారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన అమరజీవి శ్రీ పొట్టిశ్రీరాములుగారి వర్ధంతి సందర్భంగా మనస్ఫూర్తిగా నివాళులు.

## అసెంబ్లీలో చర్చకు సిద్ధమా..
## బీఆర్ఎస్‌కు డిప్యూటీ సీఎం సవాల్



ఖమ్మం జిల్లా: రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మండిపడ్డారు. లెక్కలపై అసెంబ్లీలో చర్చించేందుకు మేం సిద్ధమంటూ సవాల్ విసిరారు. ఆదివారం ఆయన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాట్లాడుతూ, మంచి పోషక విలువలు కలిగిన ఆహారం పిల్లలకు అందిస్తున్నామని తెలిపారు. నూతనంగా పెంచిన డైట్ ఛార్జీల కారణంగా రాష్ట్ర ప్రభుత్వంపై కొంత భారం పడుతుందన్నారు. "రాష్ట్ర ప్రభుత్వం నేరుగా తీసుకున్న అప్పులు 2014 నాటికి 72450 కోట్ల రూపాయలు.. ప్రభుత్వంతో పాటు కొన్ని కార్పొరేట్ బ్యాంక్‌ల ద్వారా అప్పులు చేసింది. 5893 కోట్లు రాష్ట్ర విభజన జరిగే నాటికి అప్పు ఉంటే అవి 95 వేల కోట్లకు పెరిగింది. పదేళ్లలో రాష్ట్ర ప్రభుత్వం 7 లక్షల 23 వేల కోట్లు చేసింది. అది రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలి. మేము కూడ అప్పులు చేశామని అంటున్నారు. మీరు చేసింది తినేందుకు, మేము చేసేది అప్పు కట్టేందుకు" అంటూ భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. మా ప్రభుత్వం ఏర్పడ్డాక 50 వేల కోట్లు.. మేము అప్పు వడ్డీ కలిపి 66 వేల 722 కోట్లు చెల్లించాం. 2014 రాష్ట్ర విభజన జరిగే నాటికి సంవత్సరానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టే అప్పు 6 వేల 400 కోట్లు ఉండేది. ఇంత భారం రాష్ట్ర ప్రభుత్వం మీద వేసి, తగుదునమ్మా అన్నట్టు రాష్ట్ర ప్రభుత్వం మీద అరుస్తా ఉన్నారు. 10 ఏళ్లు పెరిగిన ధరలకు అనుగుణంగా మీరు రేట్లు పెంచలేదు కాబట్టి అన్నంలో పురుగులు వంటివి వచ్చాయి. మళ్ళీ తిరిగి రెసిడెన్షియల్ స్కూల్లో టాయిలెట్స్ సరిగా లేవని మాట్లాడుతున్నారు. 10 ఏళు అధికారంలో ఉన్నది మీరే కదా?" అంటూ భట్టి ప్రశ్నించారు. "మేము కేవలం సంవత్సర కాలంలోనే పూర్తి కాకముందే 21 వేల కోట్ల రూపాయలు రుణమాఫీ చేశాం. 66 వేల కోట్ల రూపాయలు అప్పు కడుతూ రైతుల అప్పు కడుతున్నాం. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం కూడా ఇన్ని వేల కోట్లు రైతుల అప్పు కట్టలేదు. రైతు భరోసా 7 వేల 625 కోట్లు కల్పించాం. రైతు బీమా కట్టాం. 1500 రూపాయలు రైతు బీమా ప్రభుత్వం కట్టింది. ఆయిల్ ఫోం కి 40 కోట్లు విడుదల చేశాం. 30 వేల కోట్ల రూపాయలు రైతులకు మేము బోనస్ కాకుండా రైతుల కోసం మేము డిసెంబర్ నుండి వాటికి నేరుగా ఖర్చు పెట్టాం" అని భట్టి విక్రమార్క వివరించారు. పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ పంట నష్టపోయిన రైతులను పట్టించుకోలేదు. రైతుల పట్ల ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పని చేస్తుంది. భూమిలేని నిరుపేదల గురించి కూడా ప్రభుత్వం ఆలోచిస్తుంది. దానికి ప్రభుత్వం వెనకడుగు వేయడం లేదు. డిసెంబర్ 28వ తేదీన మొదటి ఇన్‌స్టాల్‌మెంట్ ఇస్తుంది. రైతుల పక్షాన, వ్యవసాయ పక్షాన కాంగ్రెస్ పార్టీ నిలబడుతుంది. సీఎం పైన, ప్రభుత్వం పైన తప్పుడు కథనాలు ప్రచురిస్తే నమ్మేందుకు ప్రజలు సిద్ధంగా లేరు. 56 వేల మంది నిరుద్యోగ యువతకు నియామక పత్రాలు అందించాం. ఇంకా 22 వేల కోట్ల బడ్జెట్‌తో 3500 ఇళ్లను నిర్మించేందుకు ప్రభుత్వం పూనుకుంది. ప్రతిపక్ష పార్టీ వాస్తవాలను అవాస్తవాలుగా చూపించే ప్రయత్నం చేస్తుంది" అని భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు.

## ఈసారి ప్లాస్టిక్‌రహిత కుంభమేళా: కిషన్‌రెడ్డి

హైదరాబాద్:కుంభమేళాలో పాల్గొనాలని తనకు ఆహ్వానం అందిందని,హాజరై పుణ్యస్నానం



ఆచరిస్తానని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు ఆదివారం(డిసెంబర్ 15) కిషన్‌రెడ్డి మీడియాతో మాట్లాడారు. 'ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13 నుంచి ఫిబ్రవరి 26 వరకు మహా కుంభ మేళా జరగనుంది. 30 కోట్ల మందికిపైగా భక్తులు పాల్గొనే అవకాశం ఉంది.వేలాది సాధు సంతులు ఈ కుంభ మేళాలో పాల్గొననున్నారు. పెద్ద ఎత్తున హిందువులు ఈ కుంభ మేళాలో పుణ్య స్నానాలు చేయనున్నారు. కుంభమేళా జరిగే రోజులను పవిత్ర మైన రోజులుగా హిందువులు భావిస్తారు. ఈసారి ప్లాస్టిక్ రహితంగా కుంభమేళా జరగనుంది. తెలంగాణ నుంచి వేలాది భక్తులు కుంభమేళాలో పాల్గొననున్నారు'అని కిషన్‌రెడ్డి చెప్పారు.

# విద్వేష 'మూర్తి'



మన రాజ్యాంగానికి 75 ఏండ్లు పూర్తయిన సందర్భంగా పార్లమెంటులో చర్చ జరుగుతోంది. బయటనేమో రాజ్యాంగ ఉల్లంఘనలు, వ్యతిరేక ఆచరణలూ విరివిగా కొనసాగు తున్నాయి. ఈ ఉల్లంఘనలు వ్యక్తులో, కొందరు సంఘ వ్యతిరేకులో చేస్తున్నది కాదు. రాజ్యాంగాన్ని రక్షించాల్సినవారే. మొన్న మొన్నటి వరకూ రాజకీయ నాయకులూ, కొన్ని పార్టీలూ ఈ పనిచేస్తున్నా యనుకున్నాం. కానీ, ఇప్పుడు ఎవరైతే రాజ్యాంగం ప్రకారం ఈ దేశ ప్రజలందరికీ న్యాయం జరిగేట్లు చూడాల్సిన బాధ్యతల్లో ఉన్న న్యాయమూర్తులే ఈ ఉల్లంఘనలకు పాల్పడటం విపరీత పరిణామం. అలహాబాదులో విశ్వహిందూ పరిషత్ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ శేఖర్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ రాజ్యాంగ వ్యతిరేక వ్యాఖ్యలు చేశారు. ఇది చాలా తీవ్రమైందిగా పరిగణించాల్సి ఉంది. అందుకనే ఆ న్యాయమూర్తిని తొలగించడానికి రాజ్యసభ సభ్యులు, సభ సెక్రటరీ జనరల్‌కు అభిశంసన నోటీసునూ అందించారు. ప్రధానంగా జస్టిస్ యాదవ్ మాట్లాడిన మాటల్లో ముఖ్యమైనది. "ఈ దేశం, ఇక్కడ నివసిస్తున్న 'మెజారిటీ' కోరికల ప్రకారం నడుస్తుంది. ఇది చట్టం" అన్నాడు. మెజారిటీ కోరికల ప్రకారం న్యాయమూర్తులు, చట్టాలు, న్యాయాలు పనిచేస్తే ఇక రాజ్యాంగం ఎందుకు? న్యాయానికీ మెజారిటీకి సంబంధం ఉందా! ఇది ఒక న్యాయమూర్తికి ఉండాల్సిన ఆలోచనేనా! అప్పుడు బలహీనవర్గాలు, మైనారిటీ వర్గాల హక్కులు, న్యాయం కోల్పోవలసిందేనా! మతమార్పిడులు, యూనిఫారమ్ సివిల్ కోడ్, వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లులు మొదలైన అంశాలపై చర్చించే వీహెచ్‌పీ సమావేశంలో న్యాయమూర్తి ప్రసంగం చేయటమే, న్యాయ వ్యవస్థ విలువలను మంటగలపడమైతే, ఇలాంటి వ్యాఖ్యలు చేయటం మరీ దారుణం. మెజారిటీ ప్రజల కోసమే పాలనా, న్యాయము కొనసాగాలని కోరుకునే వాళ్లు మతపరంగా ప్రజలలో విషబీజాలను నాటాలనీ, విద్వేషాలను రెచ్చగొట్టాలనీ, విభజించాలనీ ప్రయత్నిస్తున్నారని వేరే చెప్పాల్సిన పనిలేదు. మెజారిటీ ప్రకారమే ఏ న్యాయమైనా అన్నపుడు, మహాభారత యుద్ధమే గుర్తుకు వచ్చింది. అందులో కౌరవులు వందమంది. పాండవులు ఐదుగురే. వందమంది మెజారిటీ కదా! వారు చెప్పినట్లే పరిపాలన సాగాలంటే రాజ్యం వారికే చెందేది. కానీ కృష్ణుడు పాండవుల పక్షం చేరి న్యాయం కోసం పాటుపడ్డాడని భారత కథ చెప్పే నీతి. భారత రామాయణాలు, భగవద్గీత గురించి తరచూ మాట్లాడే సంఘ్ పరివారం, వీటి నుండి ఏమీ నేర్చుకోరా? మత ఆవలంబకుల సంఖ్యను ఆధారం చేసుకుని న్యాయమూ, పరిపాలన చేయటం, మనం ఏర్పరచుకున్న రాజ్యాంగానికి వ్యతిరేకమయినవి. మెజారిటీ ప్రకారమే నడవాలని మనం ఇక్కడ కోరుకుంటున్నామంటే పక్కన బంగ్లాదేశ్‌లో మైనారిటీలపై జరుగుతున్న వివక్షతల్ని దాడుల్ని సమర్థిస్తామా? అది ఆటవిక న్యాయమే అవుతుంది. చట్టం బహుసంఖ్యాకులకు అనుకూలంగా పనిచేస్తే అల్ప సంఖ్యాకుల హక్కులకు, స్వేచ్ఛకు, న్యాయానికి అవకాశమే ఉండదని చెప్పటం రాజ్యాంగ విరుద్ధం. అంతేకాదు, దేశంలోని జస్టిస్ యాదవ్ మాట్లాడుతూ జంతువుల వధను చూస్తూ పెరిగే పిల్లలు సహనం, కరుణ కలిగి ఉండరని మాంసాహారులందరిపైన తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. పర్సనల్ లా పేరుతో పెళ్లిళ్లు, సంప్రదాయాలు అంటే కుదరదనీ మాట్లాడారు. ఈ దేశంలో జంతువులను వధించి విదేశాలకు మాంసాన్ని ఎగుమతి చేస్తున్న వారిలో ఎక్కువమంది మెజారిటీగా ఉన్న మతస్తులే ఉన్నారన్న విషయం జస్టిస్‌కు తెలియకపోవడం విచారకరం. మాంసాహారులు, మాంసం విక్రయించే వాళ్లు కరుణ, సహనం లేని వాళ్లవుతారనే పాఠం ఆ స్థాయి న్యాయమూర్తి నుండి రావడం మన దౌర్భాగ్యం. అసలు ఒక మతం కోసం, దాని రక్షణ, సేవ కోసం పనిచేస్తున్న సెక్టేరియన్ సంస్థ నిర్వహించే సమావేశానికి న్యాయమూర్తి హాజరుకావడమే సరికాదు. కోర్టుల్లో, చట్టసభల్లో చర్చించబడుతున్న అంశాలపై బహిరంగంగా న్యాయమూర్తులు మాట్లాడటం న్యాయ విలువలకు సంబంధించిన పెద్ద సమస్య. రాజ్యాంగంపై ప్రమాణం చేసి వచ్చినవారు, లౌకిక, ప్రజాస్వామిక రాజ్యాంగ విలువలకు వ్యతిరేకంగా మాట్లాడటం అంటే రాజ్యాంగంపై దాడిగానే భావించాలని, ఇది ఆందోళనకర విషయమని సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యురాలు బృందాకరత్ చేసిన వ్యాఖ్య వాస్తవిక ప్రతిస్పందనే. న్యాయ వ్యవస్థను కూడా మతతత్వంతో నింపుతున్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఈ విద్వేష విభజన ప్రచారానికి కారణం. తరతరాలుగా వస్తున్న మతసామరస్యత, సహనం, భిన్నత్వంలో ఏకత్వం మన భారతీయ వారసత్వం. దీన్ని విచ్ఛిన్నం చేయటమేకాక, రాజ్యాంగాన్ని కూడా ధ్వంసం చేయాలని పూనుకోవడం దుర్మార్గమైనది. రాజ్యాంగం అమలులోకి వచ్చిననాడే సంఘ్ పరివార్‌శక్తులు, అంబేద్కర్ రాజ్యాంగం మాకు సమ్మతం కాదని స్పష్టంగానే ప్రకటించారు. మనుధర్మ శాస్త్రమే మా రాజ్యాంగమనీ సెలవిచ్చారు. అట్లాంటి వారు 75 ఏండ్ల రాజ్యాంగాన్ని భక్షిస్తారు కాని రక్షించలేరు. అందులో భాగమే జస్టిస్ వ్యాఖ్యలు. ప్రజలే దీన్ని తిప్పికొట్టాలి.

# ఎవరికి వారే యమునా తీరే




మోడీ ప్రభుత్వ దూకుడు విధానాలకు అడ్డుకట్ట వేయాలని, ఈ మేరకు సమష్టిగా పోరాటం సాగించాలన్న లక్ష్యంతో ఏర్పడిన ఇండియా కూటమి నాయకత్వంపై విభేదాలు తలెత్తాయి. మహారాష్ట్రలో మహాయుతి కూటమి అఖండ విజయం సాధించడం, ఇండియా కూటమి భాగస్వామ్య మహావికాస్ అఘాడీ చాలా పేలవం కావడం కూటమి నాయకత్వంలో మార్పు అవసరమన్న వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. ఇండియా కూటమికి నాయకత్వం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ విధానాలు, నిర్ణయాలు సరిగ్గా లేనందునే మహారాష్ట్రలో ఫలితాలు రాలేదని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ బహిరంగంగా ధ్వజమెత్తారు. అవసరమైతే ఇండియా కూటమికి తాను నాయకత్వం వహిస్తానని ప్రకటించారు. దీంతో కూటమి నాయకత్వంలో మార్పు అవసరమన్న అభిప్రాయాలు బయటపడుతున్నాయి. మమతా బెనర్జీయే నాయకత్వం వహించగల సమర్థురాలని, ఆమెకు నాయకత్వ బాధ్యతలు అప్పగిస్తే భవిష్యత్‌లో ఫలితాలు బాగుంటాయని ప్రతిపాదనలు ముందుకు వస్తున్నాయి. ఆర్‌జెడి అధినేత లాలూప్రసాద్, ఎన్‌సిపి (ఎస్‌పి) అధినేత శరద్ పవార్ కూడా మమతా బెనర్జీకి మద్దతు పలుకుతున్నారు. శివసేన (యుబిటి) అధినేత కూడా మమత నాయకత్వం మంచిదే అన్న అభిప్రాయాన్ని వెలిబుచ్చారు. కాంగ్రెస్ మాత్రం దీనికి అంగీకరించడం లేదు. కాంగ్రెస్ అభ్యంతరం పట్టించుకోవలసిన విషయం కాదని, ఇండియా కూటమికి నాయకత్వం బాధ్యత మమతా బెనర్జీకే తప్పనిసరిగా అప్పగించాలన్నది తన అభిప్రాయమని ఆర్‌జెడి చీఫ్ లాలూ ప్రసాద్ పాట్నాలో ఒక కార్యక్రమం సందర్భంగా తన అభిప్రాయాన్ని వెల్లడించారు. శివసేన (యుబిటి) రాజ్యసభ సభ్యుడు సంజయ్ రౌత్ ఇండియా కూటమి నాయకత్వం విషయమై తమ పార్టీ బహిరంగంగా చర్చించడానికి సిద్ధంగా ఉందని ఢిల్లీలో వెల్లడించారు.కాంగ్రెస్ నాయకత్వంతో తమకు మంచి సంబంధాలున్నాయని, అయితే కూటమిని మరింత బలోపేతం చేయాలనుకుంటే ప్రతివారూ దీనిపై చర్చించాలన్న ఆసక్తితో ఉంటారని పేర్కొన్నారు. మమతా బెనర్జీ, ఉద్ధవ్ థాకరే, లాలూ ప్రసాద్, శరద్ పవార్, అఖిలేశ్ యాదవ్ ఇలా ఎవరైనా సరే ఎవరు నాయకత్వం వహించడానికి అత్యంత సమర్థులో అన్న అంశంపై చర్చలు లోతుగా జరగాలని రౌత్ సూచించారు. మమతా బెనర్జీకి లాలూప్రసాద్ యాదవ్ బహిరంగంగా మద్దతు పలకడం కూటమిలోని భాగస్వాములైన పార్టీలపై ప్రభావం చూపిస్తోంది. ముఖ్యంగా కాంగ్రెస్‌లో అంతర్మథనం ప్రారంభమైంది. రానున్న వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేయాలన్న అవసరం ఏర్పడుతోందని కాంగ్రెస్ భావిస్తోంది. వచ్చే ఏడాది బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఆ ఎన్నికలకు ఆర్‌జెడి కాంగ్రెస్ పొత్తుతో పోటీ చేయాలన్న ఆలోచనలో ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో ఆర్‌జెడి చీఫ్ కాంగ్రెస్‌ను పక్కన పెట్టి తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీకి మద్దతు పలకడం రాజకీయంగా చర్చకు దారి తీస్తోంది. బీహార్‌లో ఆర్‌జెడి అంతగా ప్రభావం చూపించలేకపోతోంది. ఈ ఏడాది లోక్‌సభ ఎన్నికల్లో బీహార్‌లో మొత్తం 40 లోక్‌సభ స్థానాలకు ఆర్‌జెడి 23 స్థానాల్లో పోటీచేయగా, కేవలం నాలుగు స్థానాల్లో మాత్రమే విజయం సాధించగలిగింది. కాంగ్రెస్ 9 స్థానాల్లో పోటీ చేసి మూడు స్థానాల్లో గెలుపొందింది. ఏదేమైనా హర్యానా, మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో ఇండియా కూటమి ఓటమి పొందడం ఇతర రాష్ట్రాలపై కూడా ప్రభావం చూపిస్తుంది. ఈ నేపథ్యంలో లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ డిసెంబర్ 10న పార్లమెంట్ అనుబంధ భవనంలో కాంగ్రెస్ ఎంపిల సమావేశంలో మాట్లాడుతూ లోక్‌సభలో ఏకైక భారీ విపక్షం కాంగ్రెస్ పార్టీయేనని, ప్రతి అంశాన్నీ సమస్యను పరిష్కరించే సామర్థ్యం కాంగ్రెస్‌కు ఉందని స్పష్టం చేశారు. మమతా బెనర్జీ నాయకత్వానికి లాలూ ప్రసాద్, ఎన్‌సిపి (ఎస్‌పి) చీఫ్ శరద్‌పవార్ మద్దతు పలుకుతున్నట్టు ప్రకటించిన మరునాడే రాహుల్ ఈ వ్యాఖ్య చేయడం గమనార్హం. ఇండియా కూటమి నాయకులతో మన నాయకత్వ సంబంధం హార్థికమైనదని, అందువల్ల కూటమి భాగస్వామ్య నేతల వ్యాఖ్యలకు స్పందించవద్దని, కేంద్రం లోని బిజెపి ప్రభుత్వంపై, అద్వానీ అంశంపై ఒత్తిడి పెంచడానికి పోరాటం సాగించాలని రాహుల్ సూచించినట్టు కాంగ్రెస్ ఎంపి ఒకరు పేర్కొన్నారు. అయితే పార్లమెంట్ సమావేశాల్లో అదానీపై చర్చ జరగాలని డిమాండ్ చేస్తున్న కాంగ్రెస్‌కు మద్దతు విషయంలో ఆర్‌జెడి, తృణమూల్ కాంగ్రెస్ ఎంపిలు దూరంగా ఉంటున్నారు. పార్లమెంట్ కార్యకలాపాలు సజావుగా జరగకుండా ఆటంకం కలిగిస్తున్నారని బిజెపి, కాంగ్రెస్ పార్టీలపై తృణమూల్ కాంగ్రెస్ ఎంపి కళ్యాణ్ బెనర్జీ ఆగ్రహం వ్యక్తం చేయడం ఈ సందర్భంగా గమనించాల్సిన అవసరం ఉంది. బిజెపి, కాంగ్రెస్ వ్యవహరిస్తున్న తీరు వల్లనే సభ వాయిదా పడుతోందని ఆ రెండు పార్టీలు మాట్లాడడానికే ఎక్కువ అవకాశం లభిస్తోందని, తమకు అవకాశం లభించడం లేదని ఆయన ఆరోపించారు. అయితే రాజ్యసభ ఛైర్మన్, జగదీప్ ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానం ప్రతిపాదనకు మాత్రం ఇండియా కూటమి భాగస్వాములైన అన్ని పార్టీలు మద్దతు పలుకుతూ సంతకాలు చేశాయి. ఈ సంఘటన ఇండియా కూటమి సమైక్యంగా ఉందని చెప్పడానికి బలమైన ఉదాహరణ కాదు. చాలా అంశాల్లో ఇండియా కూటమి నేతలు ఎవరికి వారే యమునా తీరేలా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికే ఆమ్‌ఆద్మీ పార్టీ కూటమికి దూరంగా ఉన్న విషయం తెలిసిందే. కూటమి భాగస్వామ్య పార్టీలు చాలా వరకు కాంగ్రెస్ నాయకత్వంపై సంతృప్తిగా ఉండడం లేదు. మరో వైపు కూటమి నాయకత్వ మార్పుకు కాంగ్రెస్ మొగ్గు చూపడం లేదు.

# మా ధర మేమే నిర్ణయించుకుంటాం



రామయ్య.. పొలం పనిమీద వెళ్తుండగా దారి మధ్యలో సోమయ్య తారసపడ్డాడు. సోమయ్య కోపంతో ఊగిపోతున్నడు. ఏంది ఎన్నడూ లేంది ఇయ్యాల సోమయ్య బాగా కోపంతో ఉన్నాడు. పలకరిస్తే పోలా.. అనుకుంటూ రామయ్య మెల్లగా సోమయ్యను తట్టాడు. ఏంది సోమయ్య ఎన్నడూ లేంది ఏదో పోగొట్టుకున్నోడిలా కోపంతో ఊగిపోతున్నావు. ఏం లేదే.. ఈ ఏడాది పంట పండిందని సంబరపడాలో.. బాధపడాలో తెలియక సతమతమవుతున్నా. మొన్న గవర్నమెంటు మాత్రం మద్దతు ధర ఇంత పెంచుతున్నామని చెప్పింది కదా.. అది అత్తెసరు పెంచి మందుల ధరలు, పురుగుల మందుల ధరలను కంపెనీలు పెంచేశాయి. అంతేనా ఇప్పుడు పత్తి చేతికొచ్చిందని ఏరిపిద్దామంటే కూలీలు కూడా కిలో పది.. పన్నెండు అంటూ ఆల్ల రేటు ఆల్లు చెబుతున్నారు. దుక్కిదున్నడం నుండి పంట చేతికొచ్చే వరకు ఏటా ప్రతి పనికి రేట్లు పెరుగుతున్నాయి. కూలీలు కూడా వారి రేట్లు పెంచేస్తున్నారు. మరి నేనేందే..నేను పండించిన పంటకు ధర నిర్ణయించుకోలేకపోతున్నా. గవర్నమెంటు మాత్రం ఏదో మద్దతు ఇస్తున్నామని చెబుతున్నా ఇక్కడ మార్కెట్లో మాత్రం తేమ, తుక్కు, గూడు అంటూ నానా కొర్రీలుపెట్టి చివరకు ఇచ్చే ధర అంతంత మాత్రమే. ఇటు ధరలో కోత, అటు కూలీలకు, పురుగు మందులు, ఎరువులు ఇలా అన్నింటి ధరలు పెరిగినయి. చివరకు వడ్డీ వ్యాపారులు సైతం వడ్డీలు పెంచి నడ్డివిరగ్గొడుతున్నరే. ఇదంతా.. ఏటా ఉండేదే.. ఇప్పుడేందే ఇంత కోపంతో ఊగిపోతున్నావ్. ఏం లేదే.. మొన్న గవర్నమెంటు మన పంటకు మద్దతు ధర ఇంత అని ఏటా ఓ 500 పెంచేసి గొప్పగా ఏదో చేసినట్టు చెబుతున్నది. మరి అదే సినిమావోల్లు టిక్కెట్లు రేట్లు పెంచుకునేందుకు బెనిఫిట్ షోలు అంటూ రేట్లు పెంచేందుకు అనుమతిస్తోంది. అంటే ఆల్లు పడ్డకష్టాన్ని భర్తీ చేసుకునేందుకు ప్రభుత్వం అనుమతిస్తుంది. అంటే సినిమావాళ్లలో కార్మికులు లేరా అంటావా.. ఉన్నరే. -కానీ వాళ్లపక్షాన ఎంబడే నిలబడే గవర్నమెంటు మన పక్కన ఎందుకు ఉండదంటా.. ఎందుకంటే అందులో ఉండేవాళ్లు పెద్దమనుషులని. ఆళ్లకు నష్టంవస్తే తట్టుకోలేరనే కదనే. అంటే మనది కష్టం కాదా.. అంతేనా.. మొన్న సబ్బుల ధరలు, చాయ్పత్తి ధరలు, నూనెల ధరలు పెంచేసినా.. మనం ఇబ్బందిపడి కొంటలేమా.. అంటే మన మీదనే కంపెనీలోళ్లకు నష్టాలొస్తాయని ధరలు పెంచుతున్నారు. మరి మనం పండించే పంటలకేమో ధర ఇయ్యరు. టమాట ఉత్పత్తులన్నీ అమ్మితే భారీగా ఆళ్లకు లాభాలొస్తాయి. మరి మనం అమ్మే టమాటకు రూపాయి, అర్ధ రూపాయి పెరిగితే లబోదిబో మంటారు. కూరగాయలు పండించే మనకేమో ధర లేదని అల్లాడితే వ్యాపారులేమో ధర పెంచి అమ్మినా పట్టించుకోరు. అంటే దళారులు, వ్యాపారులకేమో డబుల్ లాభాలు తీసుకున్నా ఎవరూ పట్టించుకోవట్లే. మనం ఏడాదంతా కష్టపడి పండించే పంటకు ధర దొరకడం లేదు. ఈ ఏడాది పత్తిపంట చేతికొచ్చిందనే లోపే వర్షాలు పడి తొలుత పంటంతా తడిసిపోయింది. దీన్ని ఆసరా చేసుకుని మార్కె ట్లో వ్యాపారులు గూడు, తేమ పేరుతో ధర కోస్తున్నారు. సీసీఐ అధికారులు అధిక ధరచెల్లించి కొనుగోలు చేయాల్సి ఉన్నా ఆల్లేమో తేమఅధికంగా ఉంటే ఏం చేయలేమని చేతులెత్తేయడంతో సగం పంట వ్యాపారులకు తక్కువ ధరకే అమ్మేసినా. అందులో కూలీలు ఏరినందుకే సగం పైసలు పోయినయి. ఇక రెండోసారి ఏరిన పత్తికి కూలీల కొరత వల్ల కిలో పది.. పన్నెండు అంటూ ఆళ్లు ఇబ్బంది పెట్టినా సరే కూలీలే కదా అని ఆళ్లు ఇవ్వమన్న రేటు ఇచ్చి పత్తి ఏరిపిచ్చినా. మార్కెట్‌కు తీసుకెళ్తే సిసిఐ అధికారులు 12% తేమ ఉన్నా కొనడం లేదు. చివరకు అక్కడా ప్రయివేటు వాళ్లకు ఎంతకంటే అంతకు అమ్ముకోవాల్సి వచ్చింది. మన పంట మనమే అమ్ముకోలేకపోతే ఇక మనకు దిక్కెవరు. మనల్ని పట్టించుకోవాల్సిన గవర్నమెంటు పట్టించుకోవడం లేదు. అందుకే నేనే ఓ నిర్ణయానికొచ్చినా.. నా పంట నేనే అమ్ముకుంటా.. నా పంటకు నేనే ధర నిర్ణయించుకుంటా!

## మంత్రి అమిత్ షా పర్యటనలో అపశృతి

- జవాన్‌కు తీవ్రగాయాలు



రాయ్ పూర్ (ఛత్తీస్‌గడ్) : కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం ఛత్తీస్‌గఢ్ పర్యటన వేళ అపశృతి ఏర్పడింది. షా పర్యటన సందర్భంగా ఛత్తీస్‌గఢ్ కాంకేర్‌లో భద్రతా సిబ్బంది ముందస్తు తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో మావోయిస్టులు అమర్చిన ఐఈడీని భద్రతా సిబ్బంది గుర్తించారు. ఐఈడీని నిర్వీర్యం చేసే సమయంలో అది ఒక్కసారిగా పేలడంతో భద్రతా సిబ్బందిలో ఒక జవానుకు తీవ్రగాయాలయ్యాయి. దీంతో అతడిని వెంటనే ఆస్పత్రికి తరలించారు. తర్వాత భద్రతా సిబ్బంది ఆ ప్రాంతంలో ముమ్మరంగా సోదాలు చేపట్టారు. పేలుడు పదార్థాలతో తిరుగుతున్న తొమ్మిదిమంది మావోయిస్టులను గుర్తించి వారిని వెంటనే అరెస్టు చేశారు. అమిత్ షా పర్యటన నేపథ్యంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో కాంకేర్‌లో అధికారులు హై అలర్ట్ ప్రకటించారు. ఈ ప్రాంతంలో భద్రతా దళాలను భారీగా మోహరించినట్లు కాంకేర్ జిల్లా ఎస్పీ తెలిపారు. ఛత్తీస్‌గఢ్‌లో రెండు రోజుల పర్యటన కోసం కేంద్ర హెూం మంత్రి అమిత్ షా ఆదివారం రాయ్ పూర్ కు చేరుకున్నారు. రాయ్ పూర్, బస్తర్ జిల్లాల్లో జరిగే పలు కార్యక్రమాలకు షా హాజరుకానున్నారు.

## సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు




విజయవాడ : సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని, ప్రజలకు మంచి చేసే వ్యక్తులను, చెడు చేసే నాయకులను ఎప్పుడూ గుర్తించుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలను కోరారు. గత వైసీపీ పాలనలో రాష్ట్రం తిరోగమనంలో పయనించిందని ఆరోపించారు. నేడు అమరజీవి పొట్టి శ్రీరాములు ఆత్మార్పణ దినం సందర్భంగా తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. పొట్టి శ్రీరాములు అమరజీవిగా ఖ్యాతి పొందారని, సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఆయన ఆత్మార్పణం భాషా ప్రయుక్త రాష్ట్రాల ఆవిర్భావానికి దోహదం చేసిందన్నారు. ఆయన ప్రాణ త్యాగం తర్వాత తెలుగు రాష్ట్రం ఏర్పడిందన్నారు. స్ఫూర్తినిచ్చిన నాయకులను గుర్తుపెట్టుకుంటూనే 2014-19లో టీడీపీ అందించిన పాలనను గుర్తించుకోవాలని సూచించారు. 2019-24వరకు ఉన్న వైసీపీ అన్ని రంగాలను నిర్వీర్యం చేయడంతో పాటు టీడీపీ చేపట్టిన అభివృద్ధిని ప్రభుత్వం పక్కనపెట్టిందని విమర్శించారు. అమరావతిని, పోలవరాన్ని వైసీపీ నాశనం చేసిందని పేర్కొన్నారు. 2019లో వైఎస్ జగన్ ప్రజల నెత్తిన చెయ్యిపెట్టి, ఆస్తులే రాయించుకునే పరిస్థితి తీసుకొచ్చారని ఆరోపించారు. గత ఐదేళ్లు రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛను కోల్పోయారని వెల్లడించారు. హెల్తీ, వెల్తీ, హ్యాపీ సమాజమే తమ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. కేంద్రంలో ఏపీ పరపతి పెరిగింది కాబట్టి అప్పుడప్పుడు ఆర్థికంగా సహాయం చేస్తూ ఆక్సిజన్ అందిస్తున్నారని వివరించారు. ఆ సహాయం కూడా లేకపోతే అనేక ఇబ్బందులు వచ్చేవని అన్నారు. ఇంకా పేదవానికి ఏవిధంగా న్యాయం చేయాలనే ఆలోచన ప్రభుత్వానికి ఉందని అన్నారు. త్యాగాలు చేసిన నాయకులను చూసినప్పుడు ఇబ్బందులు అధిగమించడం కష్టం కాదని అన్నారు. దేశాన్ని ఐకమత్యంగా ఉంచడం కోసం పోరాడిన ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్, సంకల్ప సిద్ధి కోసం ప్రాణత్యాగం చేసిన ఏకైక వ్యక్తి పొట్టి శ్రీరాములు అని కొనియాడారు. ఈ సమావేశంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## అమరజీవి పొట్టి శ్రీరాములుకు ఏపీ గవర్నర్ నివాళి



అమరావతి : ఆదివారం అమరజీవి పొట్టి శ్రీరాములు వర్ధంతి సందర్భంగా గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ పొట్టి శ్రీరాములు గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడని, ఆయన ఆమరణ నిరాహార దీక్షతో అమరుడయ్యారని, దీని వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు దారితీసిందని అన్నారు. అమరజీవికి నివాళులర్పించిన వారిలో రాజ్‌భవన్ అధికారులు, సిబ్బంది ఉన్నారు. పొట్టి శ్రీరాములు వర్ధంతిని ఆత్మార్పణ దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించడంతో పలుచోట్ల వివిధ సంఘాల నాయకులు, అధికారులు, రాజకీయ పార్టీలు పొట్టి శ్రీరాములుకు నివాళులర్పించారు.

## తెలంగాణలో గ్రూప్-2 పరీక్షలు ప్రారంభం



హైదరాబాద్: తెలంగాణలో గ్రూప్ 2 పరీక్షలు ప్రారంభమయ్యాయి. 783 గ్రూప్-2 సర్వీసుల పోస్టుల భర్తీకి టీజీపీఎస్సీ (టిజిపిఎస్సి) 2022 డిసెంబరు 29న ప్రకటన జారీ చేశారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకున్న 5,51,943 మంది అభ్యర్థులు ఈ పరీక్షలు రాయనున్నారు. ఆది, సోమవారాల్లో జరిగే ఈ పరీక్షల కోసం రాష్ట్రవ్యాప్తంగా 1,368 కేంద్రాలను సిద్ధం చేశారు. ఒక్కోపేపర్‌కు 150 మార్కుల చొప్పున మొత్తం నాలుగు పేపర్లకు పరీక్ష జరుగుతోంది. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయి. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించారు. బేగంపేట్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2 పరీక్ష కేంద్రాన్ని టీజీపీఎస్సీ చైర్మన్ బుర్రా వెంకటేశం పరిశీలించారు. ఈ నేపథ్యంలో అభ్యర్థులకు టీజీపీఎస్సీ ఛైర్మన్ మాట్లాడుతూ.. గ్రూప్-2 అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలని కోరారు. ఎలాంటి ఆందోళన చెంద వద్దు అని సూచించారు. చాలా ఏళ్ల తరువాత గ్రూప్ 2 పరీక్ష నిర్వహిస్తున్నామన్నారు. అభ్యర్థులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేసామన్నారు. అభ్యర్థులు ప్రశాంతంగా పరీక్షకు హాజరు కావాలన్నారు. ఎలాంటి ఆందోళన చెందవద్దని, ఫలితాలు త్వరలోనే ఇస్తామన్నారు. 4 సార్లు వాయిదా పడ్డ తరువాత ఈ సారి పరీక్షలు జరుగుతున్నాయన్నారు.

## ఢిల్లీలో కనిష్ట ఉష్ణోగ్రత 4.9కి సెల్సియస్

'తక్కువ'గా గాలి నాణ్యత



ఢిల్లీ: ఢిల్లీలో ఆదివారం కనిష్ట ఉష్ణోగ్రత సీజన్ సగటు కంటే మూడు పాయింట్లు తక్కువగా 4.9 కి సెల్సియస్‌కు చేరిందని వాతావరణ కార్యాలయం తెలిపింది. భారత వాతావరణ శాఖ ప్రకారం గరిష్ట ఉష్ణోగ్రత 23 డిగ్రీల సెల్సియస్‌గా నమోదయ్యే అవకాశం ఉంది. గురువారం ఢిల్లీలో ఈ శీతాకాలపు అత్యల్ప ఉష్ణోగ్రత నమోదైంది. ఆరోజు కనిష్ట ఉష్ణోగ్రత 4.5 కి సెల్సియస్‌కు పడిపోయింది. అదే సమయంలో, జాతీయ రాజధాని యొక్క ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ (ఎక్యూఐ) ఉదయం 9 గంటలకు 257 రీడింగ్‌తో 'పూర్' విభాగంలో కొనసాగింది. ఆనంద్ విహార్, అలీపూర్, బవానా మరియు బురారీ క్రాసింగ్‌లలో ఎక్యూఐ వరుసగా 292, 256, 298 మరియు 288 వద్ద నమోదైంది. ద్వారకా సెక్టార్ 8లో ఎక్యూఐ 258, నెహ్రూ నగర్‌లో 299, రోహిణి 288, ముండ్కా 317 వద్ద నమోదైంది.

## 'జమిలి'కి ఎన్నో చిక్కులు, సవాళ్లు



జమిలి ఎన్నికలకు సంబంధించిన రెండు బిల్లులకు కేంద్ర కేబినెట్ గురువారం ఆమోదం తెలిపిన సంగతి తెలిసిందే. ప్రస్తుతానికి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఏకకాలంలో ఎన్నికలను నిర్వహించే బిల్లులనే ప్రభుత్వం తీసుకొస్తున్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికలపై తరువాత నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్టు తెలుస్తోంది. రామ్‌నాథ్ కోవింద్ కమిటీ సిఫార్సుల ప్రకారం లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలనూ నిర్వహించాల్సి ఉంది. అయితే స్థానిక సంస్థల ఎన్నికల విషయం ప్రస్తుతానికి పక్కనపెట్టి లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలపై తీసుకొచ్చిన బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. దీనికి 50 శాతం రాష్ట్రాల ఆమోదం తెలపవలసిన అవసరం లేదని చెబుతున్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కూడా ఒకేసారి నిర్వహించాలంటే రాజ్యాంగ సవరణతోపాటు 50 శాతం రాష్ట్రాలు ఆమోదించవలసి వస్తుంది. ఈ జమిలి ఎన్నికలకు దేశంలో 32 పార్టీలు అనుకూలంగా ఉన్నాయి. 15 పార్టీలు వ్యతిరేకిస్తున్నాయి. దీని వల్ల స్థానిక, ప్రాంతీయ అంశాలు పక్కకు పోయి జాతీయ అంశాలదే పైచేయి అవుతుందని ప్రాంతీయ పార్టీలు ఆందోళన చెందుతున్నాయి. ఈ నేపథ్యంలో జమిలి ఎన్నికల సాధ్యాసాధ్యాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వన్ నేషన్, వన్ ఎలక్షన్ ప్రక్రియ ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని ఎవరెంత మొత్తుకున్నా ప్రధాని మోడీ పట్టించుకోలేదు. జమిలి ఎన్నికల ఆలోచన వెనుక ఆంతర్యం ఏమిటి? అని ప్రశ్నించుకుంటే 2015నాటి ఓ సర్వే ప్రకారం ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు జరిగితే 77 శాతం ఓటర్లు రెండింటా ఒకే పార్టీకి ఓటు వేస్తారని తేలింది. దీన్ని దృష్టిలో ఉంచుకునే బిజెపి నేతలు జమిలి ఎన్నికలను తెరపైకి తీసుకువస్తున్నారని ఒక అంచనా. దేశమంతటా డబుల్ ఇంజన్ సర్కారుకై తహతహలాడుతున్న బిజెపి ఓటర్ల తాలూకు ఈ ఏకకాలపు ఎన్నికల మనస్తత్వం కలిసొస్తుందని బిజెపి ఆశపడుతోంది. నిజానికి ఏకకాలంలో ఎన్నికలు అనేవి మన దేశానికి కొత్తేమీ కావు. 195152లో మొదటి జనరల్ ఎలక్షన్ల నుంచి లోక్‌సభ , రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతుండేవి. అయితే కాలవ్యవధి పూర్తికాకుండానే రాష్ట్ర అసెంబ్లీలు రద్దవడం ఎప్పుడైతే మొదలైందో, అప్పుడు 1967 తర్వాత నుంచి ఎన్నికల కథ మారిపోయింది. 2020 నవంబర్ 26 న జరిగిన అఖిల భారత సభాధ్యక్షుల సమావేశంలోనూ ప్రధాని మోడీ జమిలి ఎన్నికల అమలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. లోక్‌సభకు, విధాన సభకు, స్థానిక సంస్థలకు ఒకేసారి ఎన్నికలు జరిగితే ప్రభుత్వానికి ఆర్థిక భారం చాలా వరకు తగ్గుతుందని, ఎన్నికల ఆంక్షలు పదేపదే అడ్డుతగలకుండా అభివృద్ధి పథకాలను సజావుగా అమలు చేయడానికి వీలవుతుందని అభిప్రాయం వెలిబుచ్చారు. ఎన్నికల నియమావళి అమలుతో ప్రభుత్వ పథకాలు నిలిచిపోతాయన్నది వాస్తవమే అయినా ఈ సమస్యను పరిష్కరించడానికి జమిలి ఎన్నికలే శరణ్యం అనుకోవడం సమంజసం కాదని రాజ్యాంగ నిపుణులు హెచ్చరిస్తున్నారు. ప్రస్తుత రాజకీయ పరిస్థితుల బట్టి శాసనసభల్లో అధికార పక్షాలు అధికారంలో ఉండే అవకాశాలు తక్కువగా ఉంటున్నాయి. శాసనసభ్యుల ఫిరాయింపుల వల్ల అవి మెజారిటీ కోల్పోయి, కూలిపోయే అవకాశాలే ఎక్కువగా తటస్థపడుతున్నాయి. ఏ ఒక్కపార్టీ తగిన మెజారిటీతో ప్రభుత్వాన్ని నెలకొల్పే అవకాశం లేనప్పుడు కొద్ది కాలం రాష్ట్రపతి పాలన విధించినా, ఆ తర్వాత ఎన్నికలు నిర్వహించడం తప్పనిసరి అవుతుంది. అంతేకాదు ఒక్కో రాష్ట్ర అసెంబ్లీ పదవీకాలం ఒక్కోసారి ముగింపుకి చేరుకుంటుంది. అలాంటప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగేవరకు ఆ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి కొనసాగించడం ప్రజాస్వామిక ప్రక్రియకు తీవ్ర విఘాతం కలుగుతుందని రాజ్యాంగ నిపుణులు చెబుతున్నారు. అయితే ఈమేరకు రాజ్యాంగ సవరణలు చేయడానికి మోడీ ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రస్తుత రాజ్యాంగ నిబంధనల ప్రకారం రాజ్యాంగం 83వ ఆర్టికల్ రాజ్యసభ పూర్తిగా రద్దు కావడమనేది లేకుండా చూస్తుంది. రాజ్యాంగ 85 వ అధికరణ పార్లమెంటను సమావేశ పర్చడం, సమావేశాలను ముగించడానికి సంబంధించినది. ఏడాదిలో కనీసం రెండు సార్లయినా పార్లమెంట్‌ను సమావేశపర్చాలని ఈ అధికరణ చెబుతోంది. అంటే ప్రతి రెండు సమావేశాల మధ్య వ్యవధి ఆరు మాసాలకు మించరాదు. ఆర్టికల్ 172 ఎమర్జెన్సీ పొడిగింపునకు సంబంధించింది. ఆర్టికల్ 175 రాష్ట్ర శాసన సభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగించడం, వాటికి సందేశాలను పంపించడాన్ని నిర్దేశిస్తుంది. 356 అధికరణ రాష్ట్రాల్లో కల్లోల పరిస్థితులు ఏర్పడినప్పుడు వాటిని నివారించడంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైనప్పుడు కేంద్రం జోక్యం చేసుకుని అక్కడి పరిస్థితులను చక్కదిద్దడానికి వీలు కల్పిస్తుంది. ఇప్పుడు ఈ అన్ని అధికరణాలను తగు రీతిలో సవరిస్తే కానీ జమిలి ఎన్నికలు అమలు చేయడం సాధ్యం కాదు. ప్రపంచంలో జమిలి ఎన్నికల సంప్రదాయం బెల్జియం, స్వీడన్, దక్షిణాఫ్రికాలో ఉంది. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నికల నిర్వహణకు కేంద్రానికి రూ. 4 వేల కోట్లు వరకు ఖర్చవుతుందని గణాంకాలు చెబుతున్నాయి. ఇక అసెంబ్లీ ఎన్నికల ఖర్చు వేరుగా ఉంటోంది. ప్రభుత్వ అధికారిక వ్యయం కాకుండా వివిధ పార్టీలు, అభ్యర్థులు చేసే ఖర్చు అనేక రెట్లు ఉంటుందని ఇప్పుడు జమిలి ఎన్నికలు అమలులోకి వస్తే అంత చాలా వరకు తగ్గుతుందని బిజెపి, దాని మిత్రపక్షాలు చెబుతున్నాయి. అంతేకాకుండా పరిపాలన కుంటుపడకుండా నివారించవచ్చని భరోసా ఇస్తున్నాయి.. ఏదేమైనా ఈ జమిలి ఎన్నికల నిర్వహణ ఎన్నో చిక్కులు, సవాళ్లతో ముడిపడి ఉందన్నది వాస్తవం.

## ప్రమాదాల అదుపునకు సాంకేతికత



దేశ వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలు విపరీతంగా పెరిగిపోతుండటంపై కేంద్ర రోడ్లు, రవాణా మంత్రి నితిన్ గడ్కరీ ఇటీవల లోక్‌సభలో తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తాను విదేశాలకు వెళ్లినప్పుడు ఆయా సమావేశాల్లో రోడ్డు ప్రమాదాల అంశం చర్చకు వస్తే తలదించుకోవలసి వస్తోందని ఆయన నిర్మొహమాటంగా వెల్లడించడం విశేషం. ఈ ప్రమాదాలను నివారించాలంటే ప్రజల ప్రవర్తనలో మార్పు రావాలని కూడా ఆయన సూచించారు. ఏడాదిలో సగటున 1.78 లక్షల మంది రోడ్డుప్రమాదాల బారిన పడుతున్నారని, అలాగే రోడ్డు ప్రమాదాల వల్ల అత్యధికంగా ఉత్తరప్రదేశ్‌లో ఏటా 28 వేల మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వెలిబుచ్చారు. ఈ నేపథ్యంలో రోడ్డు ప్రమాదాలకు దారి తీసే కారణాలను, ప్రాంతాలను, ఇతర పరిస్థితులను సరిగ్గా అధ్యయనం చేయడానికి, ప్రమాదాలను అదుపు చేయడానికి వీలుగా మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ (ఎంఒఆర్‌టిహెచ్) 2021లో సాంకేతిక వ్యవస్థను రూపొందించింది. ఇది ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ (ఐఆర్‌ఎడి) అనే సెంట్రల్ డిజిటల్ వ్యవస్థ. దీనిని నేషనల్ ఇన్‌ఫర్మేటిక్ సెంటర్ నిర్వహిస్తుంది. ఈ ఐఆర్‌ఎడి డేటా ప్రకారం గత నాలుగేళ్లలో దేశం మొత్తం మీద దక్షిణాది రాష్ట్రాల్లో అత్యంత ఘోరమైన రోడ్డు ప్రమాదాలు భారీ సంఖ్యలో జరిగాయని వెల్లడైంది. 2021 నుంచి 2024 డిసెంబర్ 9 వరకు 14.1 లక్షల రోడ్డు ప్రమాదాలు జరిగాయి. దక్షిణాదిలో ఈ ప్రమాదాల్లో అగ్రస్థానంలో ఉన్న ఐదు రాష్ట్రాల్లో ముందున్న తమిళనాడులో 1.9 లక్షలు, కర్ణాటకలో 1.4 లక్షలు, కేరళలో 1.3 లక్షల ప్రమాదాలు గత నాలుగేళ్లలో జరిగాయి. ఐఆర్‌ఎడి అమలులోకి వచ్చిన నాటి నుంచి 1393 రోజులు దాటిపోగా, ఆ సమయంలో ప్రతిరోజూ సరాసరిన 102 రోడ్డు ప్రమాదాలు జరిగినట్టు రికార్డు కావడం శోచనీయం. ఈ లెక్కన గత నాలుగేళ్లలో మొత్తం 14.1 లక్షల రోడ్డు ప్రమాదాలు జరగ్గా దాదాపు 17.7 లక్షల మంది బాధితులయ్యారని తెలిసింది. వీరిలో 23% మంది ప్రాణాలు కోల్పోగా, 25 శాతం మంది తీవ్రగాయాల పాలయ్యారు. 8.6 లక్షల మంది మైనర్లు కూడా ఈ ప్రమాదాలకు కారకులయ్యారు. 201516 నుంచి 201920 మధ్యకాలంలో రోడ్డు ప్రమాదాల వల్ల సంభవించే మరణాలు జాతీయ స్థాయిలో సరాసరి సంఖ్య కన్నా దక్షిణాది రాష్ట్రాలలోనే ఎక్కువగా ఉన్నట్టు దేశంలోని రోడ్డు భద్రతకు సంబంధించిన 2023 నివేదిక వెల్లడించింది. దేశం మొత్తం మీద దక్షిణాది రాష్ట్రాల్లోనే రోడ్డు ప్రమాదాలు భారీ సంఖ్యలో జరగడానికి కారణాలేమిటో అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఐఐటి మద్రాస్‌కు చెందిన డిపార్టుమెంట్ ఆఫ్ ఇంజినీరింగ్ డిజైన్ ప్రొఫెసర్ బాలసుబ్రమణియన్ సూచించారు. టు వీలర్ వాహనాలను తరచుగా వినియోగించడం, బాధితులకు జీవిత బీమా వర్తింపు తదితర అంశాలు ఈ సందర్భంగా పరిశీలించవలసిన అవసరం ఉందన్నారు. అత్యధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాల నమోదులో టాప్ మూడు రాష్ట్రాల్లో తమిళనాడులో 1.9 లక్షలు, మహారాష్ట్రలో 1.8 లక్షలు, ఉత్తరప్రదేశ్‌లో 1.5 లక్షలు నమోదయ్యాయి. రోజువారీ అత్యధిక సంఖ్యలో నమోదవుతున్న ప్రమాదాలు సగటున తమిళనాడులో 141, మధ్యప్రదేశ్‌లో 131, కేరళలో 122 ప్రమాదాలు నమోదవుతున్నాయి. రోడ్డు భద్రత యాజమాన్య వ్యవస్థలో సాంకేతికత కీలకమైన పాత్ర వహిస్తుందని మినిస్ట్రీ ఆఫ్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండ్ హైవేస్ (ఎంఒఆర్‌టిహెచ్) భాగస్వామ్య సంస్థ జార్జి ఇన్‌స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ హెల్త్ సూచించింది. అంతేకాకుండా రోడ్డు భద్రత మరింత పెంచడానికి ఐఆర్‌ఎడి వంటి డిజిటల్ వ్యవస్థలను విస్తరించాల్సిన అవసరం ఉందని సూచించింది. రోడ్డు ప్రమాదాల వివరాల సేకరణ, నిర్వహణలో ఐఆర్‌ఎడి/ఇడిఎఆర్ వంటి డిజిటల్ వ్యవస్థలను సరిగ్గా వినియోగించకపోవడంతో సమగ్రంగా ట్రాఫిక్ నిర్వహించడం కానీ, ప్రమాదాలను అదుపు చేయడం కానీ జరగడం లేదని నివేదిక పేర్కొంది. వాహనాలు ఢీకొనడం వంటి ప్రమాదాల్లో 90 శాతం మానవ ప్రమేయం వల్లనే జరుగుతున్నాయని 2022 లోని రోడ్డు భద్రత నివేదిక వెల్లడించడం ఈ సందర్భంగా గమనించవలసి ఉంది. ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘన వల్లనే ప్రధాన కారణంగా 90 శాతం డేటా వెల్లడించడం విశేషం. ఇదిలా ఉండగా 2024లో డ్రంక్ డ్రైవింగ్ వల్ల సంభవించిన రోడ్డు ప్రమాదాల కన్నా కొబ్బరి బొండాలు రోడ్లపై చెల్లాచెదురుగా పడివేయడం వల్ల జరిగే ప్రమాదాలు 2.28 రెట్లు ఎక్కువగా ఉంటున్నాయని అకో అనే సంస్థ తన అధ్యయనంలో వెల్లడించింది. వీధి కుక్కలు వెంటాడడం వల్ల 62 శాతం, ఆవులు వల్ల 29 శాతం ప్రమాదాలకు దారి తీస్తున్నాయని వివరించింది. దేశం మొత్తం మీద రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం మెట్రో నగరాలైన ఢిల్లీ ఎన్‌సిఆర్, హైదరాబాద్ నగరాల్లో 78% వరకు ఉండగా, పుణెలో 15.9 శాతం, బెంగళూరులో 14.2% ఉంటున్నాయని పేర్కొంది. నగరాల్లో రోడ్ల నిర్వహణ సరిగ్గా లేక, గతుకులు, గుంతలు ప్రమాదాలకు దారి తీస్తున్నాయని వివరించింది. రోడ్లపై గతుకుల, గుంతల వల్లనే బెంగళూరులో 44.8 శాతం, ఢిల్లీలో 13.3 శాతం, ముంబైలో 12.3 శాతం ప్రమాదాలు ఏర్పడుతున్నాయని విశ్లేషించింది. ప్రకృతి వైపరీత్యాల వల్ల కూడా వాహనాలు దెబ్బతిని ప్రమాదాలకు దారి తీస్తున్నాయని నివేదిక పేర్కొంది. తుపాన్ వల్ల వరదల ముంచెత్తి వాహనాలు దెబ్బతినడం చెన్నైలో 22 శాతం వరకు ప్రమాదాలకు దారి తీసింది. ఇలాంటి పరిస్థితుల్లో వాహనాలకు బీమా వర్తింప చేయడం తప్పనిసరి అని నిపుణులు సూచిస్తున్నారు.

## పిల్లల జీవన ప్రమాణాలు పెరిగాయా




అభివృద్ధి చెందుతున్న దేశాలలో పిల్లలు, వారి తల్లుల జీవనప్రమాణాలు మెరుగుపరచడానికి కృషి చేయడమే లక్ష్యంగా 1946 డిసెంబరు 11న యునిసెఫ్ ఏర్పాటైంది. ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉంది. మొదట దీనిని ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ పిల్లల అత్యవసర నిధి (యునిసెఫ్) అని పిలిచారు. ప్రస్తుతం దీని పేరులో 'అంతర్జాతీయ', 'అత్యవసర' అనే పేర్లను తొలగించి ఐక్య రాజ్య సమితి బాలల నిధిగా వ్యవహరిస్తున్నారు. రెండవ ప్రపంచ యుద్ధానంతరం 1946 నుండి 1950 వరకు, 'అత్యవసర అవసరాల విధానం' అంటే పిల్లల ఆహారం, దుస్తులు, ఆరోగ్య అవసరాలను, ముఖ్యంగా ఐరోపాలో యునిసెఫ్ పన్నెండు దేశాలలో ఐదు మిలియన్ల పిల్లలకు వివిధ రకాల దుస్తులను పంపిణీ చేసింది. క్షయవ్యాధికి వ్యతిరేకంగా ఎనిమిది మిలియన్లకు టీకాలు వేసింది. పాల ప్రాసెసింగ్, పంపిణీ సౌకర్యాలను పునర్నిర్మించింది. ఐరోపాలో మిలియన్ల మంది పిల్లలకు రోజువారీ అనుబంధ భోజనాన్ని అందించింది. 1951-1960 మధ్య కాలంలో యునిసెఫ్ అత్యవసర అవసరాలను తీర్చడం కొనసాగించింది. పిల్లల ఆరోగ్యాన్ని కాపాడటానికి, యునిసెఫ్ క్షయ, కుష్టు వ్యాధి, మలేరియాకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహించింది. పర్యావరణ పారిశుద్ధ్యం కోసం నిబంధనలు రూపొందించింది. తల్లి, పిల్లల ఆరోగ్య సంరక్షణ విద్యను ప్రోత్సహించింది. పిల్లలకు పోషక ప్రమాణాలను పెంచడానికి, యునిసెఫ్ దేశాలకు తక్కువ -ధర, అధిక ప్రోటీన్ కలిగిన ఆహార పదార్థాలను ఉత్పత్తి చేయడానికి, అలాగే పంపిణీ చేయడానికి సహాయ పడింది. పిల్లల సాంఘిక సంక్షేమం కోసం, యునిసెఫ్ పిల్లల పెంపకం, గృహ మెరుగుదలపై తల్లులకు అనధికారిక శిక్షణ, డే కేర్, పొరుగు కేంద్రాలు, కుటుంబ సలహా, యువజన క్లబ్‌ల ద్వారా పిల్లలకు సహాయక సేవలను ఏర్పాటు చేసింది. 1961-1970 కాలంలో యునిసెఫ్ పిల్లలకు దేశాభివృద్ధికి సహాయం చేసే భావనను పెంపొందించే కార్యక్రమాలకు అనుసరించింది. జాతీయ విధానం, పిల్లలకు సహాయపడే కార్యక్రమాల మధ్య పరస్పర సంబంధాన్ని గుర్తించి, దేశం విధానమని పిలువబడే ఈ విధానం, యునిసెఫ్ పిల్లల అవసరాలను తీర్చడంలో ప్రతి దేశం తాను ఏర్పాటు చేసిన ప్రాధాన్యతలను తగిన మార్గాల్లో అమలు చేయడానికి అనుమతించింది. పర్యవసానంగా పిల్లల మేధో, మానసిక, వృత్తిపరమైన అవసరాలతో పాటు వారి శారీరక అవసరాలను తీర్చడం యునిసెఫ్ ఉపాధ్యాయ విద్య, పాఠ్యాంశాల సంస్కరణలకు సహాయం అందించింది. పూర్వవృత్తి శిక్షణ కోసం నిధులు కేటాయించింది. సాంకేతికం విద్యను, సమాచారాన్ని ప్రోత్సహించింది. అంతర్జాతీయ, బహుళజాతి, ఆదాయ వనరుల సమకూర్పుకు ప్రభుత్వేతర ఏజెన్సీల నుండి మద్దతును పొందాలని యునిసెఫ్ భావించి, తదనుగుణ చర్యలు చేపట్టింది. గ్రామీణ ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి వార్డు లు, ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలలు, ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు, ఉచిత వృత్తి శిక్షణా పాఠశాలలు, ఉచిత వృత్తి బోధకులకు శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలు, ఆహార సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి పాఠశాలలుబీ పోషకాహార కేంద్రాలు, కమ్యూనిటీ గార్డెన్స్, డే కేర్ సెంటర్లు, బిలియన్లలో దుస్తు పంపిణీ, అనుబంధ భోజనం, వరదలు, భూకంపాలు, ఇతర ప్రకృతి వైపరీత్యాలకు గురైన లక్షలాది మందికి అత్యవసర సహాయం అందించింది. 5 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న 307 మిలియన్ల మంది పిల్లలు పోషకాహార లోపాన్ని నివారించడానికి,17 మిలియన్ల మంది పాఠశాల నుండి బయట పిల్లలుబీ నైపుణ్యాల అభివృద్ధితో 4 మిలియన్ల పిల్లలు, యువకులు లాభోక్తులైనారు. సురక్షితమైన తాగునీరు 18.3 మిలియన్ల ప్రజలుబీ ప్రాథమిక పారిశుధ్య సేవలతో 15.5 మిలియన్లు, 96 దేశాలలో 281 అత్యవసర పరిస్థితుల్లో మానవతా సహాయం పొందారని స్పష్టం చేసింది.